




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

అన్నమయ్య

శుక్రవారం | 11 జులై 2025

పేజీలు 8




National Green Tribunal

Case Details


| | | | |
|---|---|---|---|
| ing mber | 330512900260/2025 | Filing Date | 11-05-2025 |
| rty Name | AKEPATI SIVASANKAR REDDY VS STATE OF ANDHRA PRADESH | | |
| titioner vocate(s) | K. KHAGESWAR REDDY | Respondent Advocate(s) | |
| t | ENVIRONMENT (PROTECTION) ACT, 1986 | | |
| se mber | Original Application No. 123/2025 | Registered On | 09-07-2025 |

# వన్. టు. త్రీ/2025

▲ తాళ్లపాక చెరువు ఆక్రమణలపై కేసు రిజిష్టర్ చేసిన ఎన్.జి.టి.

▲ అన్నమాచార్య డీమ్డ్ యూనివర్సిటీపై తీవ్ర ఆరోపణలు

▲ చెరువులో రోడ్డు తొలగింపునకు మధ్యంతర ఉత్తర్వులు కోరిన పిటీషనరు






Annamacharya Deemed University buildings and f lane road in Thallapaka P

**శ్రీమాన్ అన్నమాచార్యుల వారు ఆడిపాడిన తాళ్లపాక చెరువు కబ్జాదారుల కబంధహస్తాల్లో చిక్కిశల్యమై పోతుండటంపై గళం విప్పిన జర్నలిస్టులు, న్యాయవాదులు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్(ఎన్జీటీ)ను ఆశ్రయించారు. మే నెలలో ఆన్లైన్లో వారు దాఖలు చేసిన కేసును క్షుణ్ణంగా పరిశీలించిన ఎన్జీటీ అధికారులు జూలై నెల 9వ తేదీ బుధవారం కేసు రిజిష్టర్ చేశారు. కేసు నెంబర్ కూడా కౌంట్ డౌన్ స్టార్ట్ అన్నట్టుగా 123(వన్ టు త్రి) అని రావడం చూస్తే తాళ్లపాక చెరువు పునరుద్ధరణ అనేది అనివార్యమని, అది భగవత్ సంకల్పం అని తాము భావిస్తున్నట్లు పిటీషనరు, న్యాయవాదులు చెబుతున్నారు.**

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** రాజంపేట మండలం తాళ్లపాక గ్రామంలో చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన చెరువు ఆక్రమణలకు గురైందని, దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ చెన్నైలోని జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఎన్.జి.టి.)లో కేసు దాఖలైంది. ఆకేపాటి శివశంకర్ రెడ్డి అనే జర్నలిస్ట్ ఈ ఫిర్యాదును దాఖలు చేశారు. అన్నమాచార్య డీమ్డ్ యూనివర్సిటీ ఛాన్సలర్ చొప్పా గంగిరెడ్డి చెరువు స్థలంలో అక్రమంగా భవనాలను నిర్మించడం ద్వారా ఆధ్యాత్మిక ఆనవాళ్లకు, పర్యావరణ సమతుల్యతకు భంగం కలిగించారని ఈ ఫిర్యాదులో ప్రధానంగా ఆరోపించారు.


**ఫిర్యాదులోని ముఖ్యాంశాలు**

తాళ్లపాక చెరువు ఆ గ్రామం వద్ద మొదలై న్యూ బోయినపల్లి వద్దనున్న చెన్నై-హైదరాబాద్ జాతీయ రహదారి వరకు 1062, 1079, 1108, 1085, 1082, 1080 సర్వే నెంబర్లలో 170 ఎకరాలకు పైగా విస్తరించి ఉంది. మిగతా 2లో

## విద్యా వ్యవస్థ ప్రక్షాళనతో మెరుగైన పలితాలు

* టీచర్స్,పేరెంట్స్ ప్రోత్సాహం తో అద్భుత ఫలితాలు
* మంచి ఆశయంతో పనిచేసే నారా లోకేష్ ఆధ్వర్యంలో
* విద్యాశాఖకు మంచి రోజులు,,,
* ప్రచారం కంటే విద్యార్థుల భవిష్యత్ ముఖ్యం,,,
* పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో చమర్తి

**రాజంపేట,మేజర్ న్యూస్:** టీచర్స్ పేరెంట్స్ పరస్పర సహకారంతో విద్యార్థులకు అండగా నిలిస్తే అద్భుత ఫలితాలు సాధించవచ్చునీ రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. గురువారం నాడు గురు పౌర్ణమి సందర్భంగా రాజంపేట బాలికల హైస్కూల్ నందు నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా అధికారులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బాగు చేయడానికి మంచి ఆలోచన ఉన్న మంత్రి నారా లోకేష్ మనకు దొరికారని,ప్రచారం కంటే విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని,తల్లికి వందనం పేరుతో ప్రతి ఇంటిలో ప్రతి చిన్నారి చదువుకునేలా ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని ఆయన తెలియజేసారు. ప్రతి విషయాన్ని ప్రచారం చేసుకోకుండా నాణ్యమైన విద్యా వ్యవస్థను నెలకొల్పేందుకు విద్యార్థులకు కూడా నాణ్యమైన పుస్తకాలు, మిగతా 2లో




## "పోరంబోకు"లు పోతనాయ్!

### - గాలివీడు మండలంలో యథేచ్ఛగా ప్రభుత్వ భూముల కబ్జా

**గాలివీడు మేజర్ న్యూస్:** వెలిగల్లు రిజర్వాయరును ప్రారంభించాక గాలివీడు మండలంలోని ప్రభుత్వ, పోరంబోకు భూములు అన్యాక్రాంతం అయిపోతున్నాయి. ప్రత్యేకించి పందికుంట రెవెన్యూ గ్రామంలో ఈ తాకిడి ఎక్కువగా ఉండటంతో రెవెన్యూ అధికారులకు, ప్రభుత్వానికి పలుమార్లు ఫిర్యాదులు వెళ్లాయి. ఇక్కడ తహసీల్దారుగా శ్రావణి ఉన్న కాలంలో పందికుంట గ్రామంలోని సర్వే నెంబర్ 175లో 111.67 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఉన్న ఆక్రమణదారులను పిలిపించి హెచ్చరించి బోర్డులు నాటించారు. ఆమె బదిలీ అయిపోగానే మళ్లీ కబ్జాలు మొదలయ్యాయి. ఆ తర్వాత ఇటీవల అదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి కలెక్టరుకు ఫిర్యాదు చేయడంతో తహసీల్దారు విచారణ చేసి కబ్జాలను ధృవీకరించారు. 214 సర్వే నెంబర్లో 1.10 ఎకరాలు, 212లో 0.21 ఎకరా సెంట్లు స్వాధీనం చేసుకున్నారు. ఆ మేరకు ఫిర్యాదుదారుడికి ఎండార్స్మెంట్ కూడా ఇచ్చారు. ఆ స్థలంలో హెచ్చరిక బోర్డులు కూడా మిగతా 2లో



## ప్రతిష్టాత్మకంగా మెగా పేరెంట్ టీచర్స్ డే కార్యక్రమం



**సుండుపల్లి మేజర్ న్యూస్:** సుండుపల్లి మండల వ్యాప్తంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు , ఎంపీపీ స్కూల్ అన్న నందు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల వ్యాప్తంగా ఉన్న ప్రధానోపాధ్యాయులు తల్లిదండ్రులకు తెలియజేస్తూ తల్లిదండ్రులు ఉపాధ్యాయులు భాగ్య సమయం కావాలని, విద్యార్థినీ విద్యార్థుల విద్య పురోగతికి తండ్రిదనులు ఉపాధ్యాయులు కృషి చేసే విధంగా వ్యవహరించాలని పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులకు ఉందని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం అనేక సంస్కరణలో ప్రవేశపెట్టడం జరిగిందని, పిల్లల భవిష్యత్తు కోసం విద్యాశాఖ మంత్రి ఎంతో పట్టులతో పిల్లల భవిష్యత్తు కోసం అనేక సంస్కరణలను ప్రవేశపెడుతున్నాడ తెలియజేశారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లికి వందనం అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని అంతేకాకుండా పిల్లలు ఎలాంటి డ్రెస్ వేసుకోవాలో ఆ డ్రెస్సును బెల్టు పుస్తకాలు సాక్సులు కూడా రాష్ట్ర ప్రభుత్వమే అందించడం ఎంతో శుభ పరిమాణం అని తెలియజేశారు.





## విద్యా వ్యవస్థ ప్రక్షాళనతో మెరుగైన పలితాలు





**(మొదటి పేజీ తరువాయి)**యూనిఫాం, ఇతర సామాగ్రిని అందజేస్తున్నామని, తల్లికి వందనంతో ప్రతి బిడ్డ చదువుకునేలా కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, ప్రతి ఒక్కరూ చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదిగితే ప్రభుత్వం యొక్క లక్ష్యం నెరవేరుతుందని ఆయన తెలియజేశారు. ఒకప్పుడు పాఠశాలల్లో భోజనానికి ఉపయోగించే సామాగ్రి నాణ్యతకు నేడు కూటమి ప్రభుత్వంలో పాఠశాలల్లో వినియోగిస్తున్న ఆహార పదార్థాలకు తేడా చూసి మంచి ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన రాజంపేట పార్లమెంట్ ఇంచార్జి ఎల్లటూరి శ్రీనివాసరాజు, టిడిపి నాయకులు గీతాంజలి విద్యాసంస్థల అధినేత రమణ, రాజంపేట రూరల్ అధ్యక్షుడు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు, ఉపాధ్యక్షుడు సతీష్ రాజు, ఉపాధ్యాయ సిబ్బంది, మరియు టిడిపి ముఖ్య నాయకులు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# వన్. టు. త్రి /2025

**(మొదటి పేజీ తరువాయి)**ఈ చెరువు గతంలో తన ఆయకట్టు కింద ఉన్న వ్యవసాయ భూములకు నీటిని అందించడమే కాకుండా, వివిధ రకాల పక్షులకు ఆశ్రయం కల్పించింది. కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని కీర్తిస్తూ 32,000 కీర్తనలు రచించిన ప్రసిద్ధ వాగ్గేయకారుడు శ్రీమాన్ అన్నమాచార్యుల వారి బాల్యం ఈ చెరువుతో ముడిపడి ఉంది.

### అక్రమార్జనే ఆలంభన

తాళ్లపాక పంచాయతీలోని సిద్దులపల్లికి చెందిన చొప్పా గంగిరెడ్డి అనే రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగి అన్నమాచార్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ పేరుతో నడుపుతున్న తన విద్యాసంస్థల భవనాలు, ఇతర అవసరాల కోసం 1085, 1079, 1082, 1080 సర్వే నెంబర్లలో చెరువును ఆక్రమించారు. ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో జిల్లా రిజిస్ట్రార్‌గా పని చేసినప్పుడు నకిలీ స్టాంపు పేపర్ల కుంభకోణంలో (తెల్గి స్కామ్) కీలక పాత్ర పోషించారని విస్తృతంగా ఊహాగానాలు వచ్చాయి. ఈ కేసు నుంచి తప్పించుకోవడానికి ఆయన స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. అలాంటి అవినీతి నేపథ్యం, అక్రమంగా వచ్చిన సంపద ఆయనకు ముఖ్యమంత్రులతో సహా రాష్ట్ర పరిపాలనలోని ఉన్నతాధికారులను సులభంగా సంప్రదించే అవకాశం కల్పించింది. తద్వారా ఆయన చెరువు భూమిలో భవనాలను నిర్మించి తన విద్యాసంస్థలను విస్తరించుకున్నారు.

### చెరువు కబ్జాకు సహకారం

చొప్పా గంగిరెడ్డి చెరువును ఆక్రమించి కళాశాల నడుపుకొంటున్నప్పటికీ అక్రమ సంపాదన ద్వారా రాజకీయ మద్దతు పొంది, తన విద్యాసంస్థలకు స్వయం ప్రతిపత్తి హోదాను, 2023లో డీమ్డ్ యూనివర్సిటీ హోదాను కూడా పొందగలిగారు. ఈ విషయంలో ఐఏఎస్ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వాలు చెరువు ప్రాధాన్యతను విస్మరించి ఆయనకు ఎనలేని తోడ్పాటునందించాయి.

### రెవెన్యూ రికార్డుల తారుమారు

చొప్పా గంగిరెడ్డి రెవెన్యూ అధికారుల సహాయంతో రెవెన్యూ రికార్డులను తారుమారు ఈచేశారు. చెరువు ఆక్రమణలను కప్పిపుచ్చడానికి కొన్ని రికార్డులను రెవెన్యూ కార్యాలయాలలో అందుబాటులో లేకుండా చేశారు. అందువల్ల ఆక్రమణలను తేల్చాలంటే 1906 నాటి గ్రామ పటం మాత్రమే కచ్చితమైనది.

### గత ఏడాది అక్టోబరు నుంచి మొదలు

మొదటిసారిగా 2024 అక్టోబర్లో "నేటి దినపత్రిక సూర్య" చెరువు ఆక్రమణపై కథనాలు ప్రచురించింది. దీనిపై విద్యార్థి సంఘాలు, రాజకీయ పార్టీలు అక్టోబర్ 24, 2024న జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాయి. అక్టోబర్ 26, 2024న, పిటిషనర్ తన న్యాయవాదులతో కలిసి రాజంపేట రెవెన్యూ డివిజన్ సబ్-కలెక్టర్‌కు వివరణాత్మక వినతిని సమర్పించారు, ఆక్రమణలను తొలగించి, ఆక్రమణదారులపై క్రిమినల్ చర్య తీసుకోవాలని కోరారు. సబ్-కలెక్టర్ చర్య తీసుకుంటానని హామీ ఇచ్చినా, చొప్పా గంగిరెడ్డితో కుమ్మక్కై నిశ్శబ్దంగా ఉన్నారు. అందువల్ల ఆమెను వ్యక్తిగత హోదాలో ప్రతివాదిగా చేర్చారు.

### ప్రధానమంత్రికి ఫిర్యాదు

తాళ్లపాక చెరువును కబ్జా చేస్తూ విస్తరిస్తున్న విద్యాసంస్థ తీరుతెన్నులపై ఆగ్రహించిన పిటీషనర్ తరపు న్యాయవాదులలో ఒకరైన కానాల ఖగేశ్వర్ రెడ్డి జనవరి 13, 2025న ప్రధానమంత్రికి ఫిర్యాదుచేశారు. ఆ ఫిర్యాదును అన్నమయ్య జిల్లా కలెక్టర్‌కు పంపినా, ఇప్పటివరకు ఎటువంటి చర్య తీసుకోలేదు.

### లీగల్ నోటీసు

ఎన్.జి.టి. చట్టంలోని నిబంధనల ప్రకారం పిటీషనర్ 2025 ఫిబ్రవరి 21న రాయచోటి బార్ అసోసియేషనుకు చెందిన తన న్యాయవాది కానాల విజయభాస్కరరెడ్డి ద్వారా రెవెన్యూ, పర్యావరణం విభాగాల ప్రిన్సిపల్ సెక్రటరీలకు, కలెక్టరుకు, అన్నమాచార్య డీమ్డ్ యూనివర్సిటీ ఛాన్సలరుకు లీగల్ నోటీసులు పంపారు. మీరు కబ్జాలు తొలగించి తాళ్లపాక చెరువును పునరుద్ధరించకపోతే గ్రీన్ ట్రిబ్యునలును ఆశ్రయించాలనే తన ఉద్దేశ్యాన్ని అందులో తెలియజేశారు. దీనికి కూడా ప్రతివాదులు స్పందించలేదు.

### తహసీల్దార్ నోటీసులు - హైకోర్టులో పిటిషన్

ప్రజల నుంచి చెరువు ఆక్రమణల తొలగింపునకు డిమాండ్లు పెరిగాయి. ఈ నేపథ్యంలో రాజంపేట తహసీల్దార్ హైవే నుంచి అన్నమాచార్య డీమ్డ్ యూనివర్సిటీకి చెరువులో అక్రమంగా నిర్మించిన రోడ్డును తొలగించాలని నోటీసులు జారీ చేశారు. అయితే యూనివర్సిటీ యాజమాన్యం ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించి 4 వారాల తాత్కాలిక స్టే పొందింది. మార్చి 26, 2025న స్టే గడువు ముగిసిన తర్వాత విశ్వవిద్యాలయం తన రిట్ పిటిషన్‌ను (W.P.NO.2875/2025) ఉపసంహరించుకుంది. ఆ తర్వాత కూడా అధికారులు అన్నమాచార్య డీమ్డ్ యూనివర్సిటీ ఆక్రమణలను కూల్చివేయలేదు. పైగా అన్నమయ్య జిల్లా కలెక్టర్ (రిట్ పిటిషన్‌లో ప్రతివాది నెం.2) తో సహా రెవెన్యూ అధికారులు చొప్పా గంగిరెడ్డికి తాము అండగా ఉన్నామని పరోక్షంగా తెలియజేయడానికి వివాదాస్పదంగా మారిన ఆ యూనివర్సిటీలోనే ఏప్రిల్ 2, 2025న రెవెన్యూ అధికారులకు శిక్షణా తరగతులు నిర్వహించారు.

### సుప్రీంకోర్టు తీర్పుల ఉల్లంఘన

సుప్రీంకోర్టు 16.07.2024 నాటి మిర్జా అబిడ్ బేగ్ వర్సెస్ యు.పి. రాష్ట్రం మరియు ఇతరులు సివిల్ అప్పీల్ నెం.1904/2020 లో రాష్ట్రంలోని చెరువులు/సరస్సులు/నీటి వనరులను రక్షించడం మాత్రమే కాకుండా అక్రమంగా పూడ్చిన చెరువులు/సరస్సులు/నీటి వనరులను పునరుద్ధరించడం కూడా రాష్ట్రం యొక్క రాజ్యాంగపరమైన కర్తవ్యం అని తీర్పు చెప్పినప్పటికీ, ప్రతివాదులు ఈ తీర్పును ఉల్లంఘించారు.

### మొదట రోడ్డు తొలగించండి

తహసీల్దార్ అన్నమాచార్య డీమ్డ్ యూనివర్సిటీకి జారీ చేసిన నోటీసుల (Ref.NO.A/522/2024 తేదీ 23.12.2024, Ref.NO.B/27/2025 తేదీ 21.01.2025) పర్యవసానంగా రహదారిని వెంటనే తొలగించాలని ప్రతివాదులను ఆదేశించాలని పిటీషనర్ తాత్కాలిక ఉపశమనాన్ని కోరారు.

### జరిమానా డబ్బుతో చెరువును ఉద్ధరించండి

1906 గ్రామ పటం ఆధారంగా సర్వే చేయించి చెరువులోని అన్నమాచార్య డీమ్డ్ యూనివర్సిటీ భవనాలను, రహదారులన్నింటినీ కూల్చివేసి, తొలగించాలని ప్రతివాదులను ఆదేశించడం ద్వారా చెరువు యొక్క అసలు రూపాన్ని రక్షించాలని, సహజ స్థితికి పునరుద్ధరించాలని పిటీషనర్ విజ్ఞప్తి చేశారు. చెరువు మొత్తం విస్తీర్ణాన్ని సర్వే చేయడానికి, సరిహద్దులను నిర్ణయించడానికి, పునరుద్ధరించడానికి, పరిసరాలను సుందరీకరించడానికి అయ్యే ఖర్చులను ప్రతివాదులైన జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్, రాజంపేట సబ్ కలెక్టర్ వైఖోమ్ నదియా దేవి, రాజంపేట తహసీల్దారు పీర్ మున్ని, యూనివర్సిటీ ఛాన్సలర్ చొప్పా గంగిరెడ్డిలకు జరిమానా విధించడం ద్వారా రాబట్టాలని, అలా అయితేనే శ్రీమాన్ అన్నమాచార్యుల వారి ఆత్మ శాంతిస్తుందని కోరారు. మొత్తమ్మీద ఈ ఫిర్యాదుతో తాళ్లపాక చెరువు ఆక్రమణ వివాదం జాతీయ హరిత ట్రిబ్యునల్(ఎన్జీటీ) దృష్టికి వెళ్లింది. విచారణ తర్వాత ట్రిబ్యునల్ ఎలాంటి ఆదేశాలు జారీ చేస్తుందో వేచి చూడాలి. ఈ కేసు పర్యావరణ పరిరక్షణ, చారిత్రక జలవనరుల రక్షణ ప్రభుత్వ అధికారుల జవాబుదారీతనంపై తీవ్ర ప్రభావాన్ని చూపే అవకాశం ఉంది.

## "పోరంబోకు"లు పోతనాయ్!

**(మొదటి పేజీ తరువాయి)**నాటారు. కానీ కొద్దిరోజులకు ఆ హెచ్చరికలను కాలదన్ని మళ్లీ కబ్జా చేసేస్తున్నారు. వెలిగల్లు రిజర్వాయరు నీళ్లు వచ్చాక భూములకు గిరాకీ పెరిగింది. రేట్లు కూడా పెరిగాయి. కొన్నిచోట్ల ఎకరా రూ.20 లక్షల దాకా పోతోంది. అందువల్ల పోరంబోకు భూములను అడ్డదిడ్డంగా కబ్జా చేసి సాగు చేస్తున్నారు. ఈ ప్రాంతంలో వ్యవసాయం తర్వాత పాడి, జీవాల పెంపకమే ప్రధాన వృత్తులుగా ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో పోరంబోకు భూములు లేకపోతే పశువులను, జీవాలను ఎలా మేపుకోవాలని వాటి యజమానులు ఆందోళన చెందుతున్నారు. అన్నీ ప్రైవేటు భూములే అయిపోతే తాము చేలల్లోకి అడుగు పెట్టడానికి కూడా ఉండదని భూమి లేని నిరుపేదలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కబ్జాలను అరికట్టకపోతే పేద ప్రజలు జీవించే హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని విద్యావంతులు విచారం వెలిబుచ్చుతున్నారు. అంతేగాకుండా భవిష్యత్తులో ప్రభుత్వం కార్యాలయాలో, కర్మాగారాలో నిర్మించాలనుకుంటే భూములు కొనాల్సిన వస్తుంది. రాష్ట్రం ఆర్థికంగా ఎంతో వెనుకబడి ఉన్నందున పల్లెల్లో లక్షలు పోసి భూములు కొని మరీ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి ప్రభుత్వాలు పూనుకుంటాయా అనేది మరో ఆందోళనకరమైన విషయం. ఎందుకంటే ఇక్కడ పోరంబోకు భూములు చాలా ఉన్నాయి. రోడ్డు వసతి, నీటి వసతి ఉంది. ప్రత్యేకించి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టడానికి చాలా అనువైన ప్రాంతంగా చెప్పొచ్చు.

### అధికారులపై కేసులు పెట్టాల్సిందే!

స్థానికులు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోకుండా ఉండిపోతున్నారని, పట్టించుకున్నా కొద్దిరోజులేనని, తర్వాత వదిలేస్తున్నారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీన్ని అలుసుగా తీసుకుని కబ్జాదారులు ఫిర్యాదుదారులతో గొడవలకు దిగుతున్నారు. ఈ నేపథ్యంలో ఇకపై కబ్జాలపై ఫిర్యాదు చేయాల్సి వేస్తే ప్రభుత్వ భూములను రక్షించాల్సిన అధికారులు తమ విధులు నిర్వర్తించడం లేదని ఫిర్యాదులు చేయాలని అక్కడి విద్యావంతులు భావిస్తున్నారు.

# 500 మొక్కలు పంపిణీ చేసిన పాఠశాల కరస్పాండెంట్



**రామాపురం మేజర్ న్యూస్:** ప్రతి ఒక్క విద్యార్థి తరపున మొక్కలు నాటి వాటిని పెంచాలని శ్రీమన్నారాయణ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ రేకం నారాయణ అన్నారు. మండలంలోని కసిడ్డి గారి పల్లి పంచాయతీ శ్రీమన్నారాయణ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో బుధవారం ఆయన పాఠశాల ఆవరణంలో విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి ఆయన మొక్కలు నాటారు. అలాగే మండలంలోని అన్ని పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు పాఠశాల ఆవరణంలో నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ పాఠశాల పనిచేసే విద్యార్థులకు ఒక్కొక్కరికి మూడు మొక్కలు చొప్పున 500 మొక్కలను పంపిణీ చేసి నాటే అన్నారు. విద్యార్థులు ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగినప్పుడే ఇటు ఉపాధ్యాయులకు అటు తల్లిదండ్రులకు మంచి గౌరవం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి తమవంతుగా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పనిచేయాలి



**రామాపురం మేజర్ న్యూస్:** పాఠశాలల అభివృద్ధికి విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తమవంతుగా పనిచేయాలని రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి జిల్లావిద్యాశాఖ అధికారి సుబ్రమణ్యం పిలుపునిచ్చారు మండలంలోని కొండవాళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గురువారం జరిగిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం 2.0 పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి డిఇఓ సుబ్రహ్మణ్యం మండిపల్లి లక్ష్మి ప్రసాద్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలలకు తీసుకోని విధంగా 100% ఫలితాలతో సాధించాలన్నారు అందుకు తగ్గట్టుగా పాఠశాలల నిర్వహణ తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తీసుకోవాలన్నారు విద్యార్థుల చదువుకు కావలసిన ఆర్థిక వనరులకు తల్లిదండ్రులు ఇబ్బంది పడకుండా ప్రభుత్వమే తల్లికి వందనం 13000 ఇస్తుందన్నారు నేటి సమాజంలో ప్రభుత్వ పాఠశాల అంటే చిన్నచూపుతో ఉన్నారని అభిప్రాయము తొలగిపోయేలా పాఠశాల అభివృద్ధికి ప్రణాళికలో రచించుకొని పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలన్నారు మండల విద్యాశాఖ అధికారి రామకృష్ణుడు మాట్లాడుతూ ఆడపిల్లల్లో బ్యాడ్ టచ్ గుడ్ టచ్ గురించి వివరించి పాఠశాలలని బయట ప్రాంతంలోని ఎవరైనా తమ పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే ముందుగాతమ తల్లికి తెలియపరచాలని సూచించారు పాఠశాల ఆవరణలో చుట్టుపక్కల మద్యపానం మత్తు పదార్థాలు అమ్మకాలు జరుగుతుంటే పేరెంట్స్ కమిటీ ఉపాధ్యాయులు లోకల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు చేయాలన్నారు పిల్లలఎదుట తండ్రులు మత్తు పదార్థాలు మద్యపానం సేవించడం లాంటివి చేయకూడదని తల్లిదండ్రులకు తెలియజేశారు అనంతరం పాఠశాలలో మొక్కలు నాటి వాటికి విద్యార్థుల తల్లిదండ్రుల పేర్లు పెట్టి వీటిని నీరు పోసి రక్షణ కల్పించే పెంచే బాధ్యత విద్యార్థులకు అప్పచెప్పారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 జయచంద్ర టిడిపి నాయకులు సహదేవ రెడ్డి హరినాథ్ రెడ్డి రాజారావు తెలుగు ఉపాధ్యాయసంఘం నాయకుడు రామచంద్ర ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక కృషి -మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**రామాపురం మేజర్ న్యూస్:** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తన వంతు ప్రత్యేక కృషి చేస్తానని రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు

గురువారం మండలంలోని హసనపురం పంచాయతీ కొండవాండ్ల పల్లి లో మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, లక్ష్మీ ప్రసాద్ రెడ్డి లు పర్యటించారు .ఈ సందర్భంగా వారు గ్రామంలో సమస్యలపై ఆరా తీశారు .ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వెంటనే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం బంకు వెంకటరామిరెడ్డి ఇచ్చిన విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రమేష్ రెడ్డి



మాజీ జడ్పీటీసీ సభ్యుడు నాగ సుబ్బారెడ్డి అన్నమయ్య జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానటరింగ్ కమిటీ సభ్యులు వెంకటరమణ సహదేవరెడ్డి సురేందర్ రెడ్డి రామకృష్ణ గౌడ్ హరినాథ్ రెడ్డి దేవదర్శన్ రెడ్డి రవి శంకర్ రెడ్డి అంజనా రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# ప్రజల సంక్షేమం అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

## -డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



**గాలివీడు,మేజర్ న్యూస్** తెలుగుదేశం ప్రభుత్వం ప్రజా సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నదని రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన గురువారం మేఘ పేరెంట్స్ టీచర్స్ కార్యక్రమంలో భాగంగా నూలువీడులోని శ్రీ సరస్వతి విద్యానికేతన్ హై స్కూల్ లో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలన్నీ ఒకదాని తర్వాత ఒకటి అమలు చేయడం జరుగుతున్నదని కొనియాడారు. రాష్ట్రం ఎంతో ఆర్థికంగా వెనుకబడి ఉన్నప్పటికీ ప్రజాసించామన్ని దృష్టిలో పెట్టుకొని తల్లికి వందనం కార్యక్రమాన్ని అమలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 64 లక్షల విద్యార్థులకు గాను 8000 కోట్ల పైన తల్లులకు వారి అకౌంట్లో జమ చేయడం జరిగిందని తెలిపారు. త్వరలోనే మహిళలు బస్ సౌకర్యం కూడా కలగజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. మేఘ పేరెంట్స్ టీచర్స్ సమావేశాల వల్ల పాఠశాలల అభివృద్ధితోపాటు విద్యార్థుల అభివృద్ధికి వారి క్రమశిక్షణకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఇలాంటి సమావేశాలు మరిన్ని జరగాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ఎలా చదువుతున్నారు, వారి క్రమశిక్షణ ఎలా ఉన్నది, వారి ప్రవర్తన ఎలా ఉన్నది, అనేదానిపైన ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని పేర్కొన్నారు. నూలివీడు సరస్వతి స్కూల్ పాఠశాల యజమాన్యం తల్లిదండ్రులు లేని విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించడం అభినందించదగ్గ విషయమని కొనియాడారు. ప్రస్తుతం నెలకొన్న పోటీ ప్రపంచంలో కార్పొరేట్ స్థాయిలో ఒక గ్రామీణ ప్రాంతంలో పాఠశాలను నడపడం అంత ఈజీ కాదని గత కొన్ని సంవత్సరాలుగా విద్యార్థుల తల్లిదండ్రులు సహకారంతో పాఠశాలను అభివృద్ధి పథంలో నడిపించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రమౌళీశ్వర్, ఎంఈఓ నాగరాజ్, పులికుంట సర్పంచ్ పార్థసారధి రెడ్డి మాజీ ఎంపీపీ వెంకటనారాయణ రెడ్డి, నూలవీడు సొసైటీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి,మాజీ సర్పంచులు మహమ్మద్ రియాజ్, టిడిపి నాయకులు కాలవపల్లి రామ్మోహన్ నాయుడు, కుమార్ రెడ్డి, ఉదయ్ కుమార్, నాగేశ్వరరావు, మీటే నాయక్, ధర్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధుని తల నరికిన ఉన్మాద దుర్ఘటనపై సమగ్ర విచారణ అవసరం

**పీలేరు,మేజర్ న్యూస్:** తథాగతుడు గౌతమ బుద్ధుని తల నరికిన ఉన్మాద దుర్ఘటనపై విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేసి నిందితులపై దేశ ద్రోహం నమోదు చేసి,
కుల వివక్షతో బౌద్ధులను అవమానించి – దురుసు ప్రవర్తనతో దళిత నేతల్ని గాయపరచి, బాధితులపై తప్పుడు కేసులు నమోదు చేయించిన అన్నమయ్య జిల్లా ఎస్పీ పై హత్యాయత్నం మరియు అట్రాసిటీ కేసు నమోదు చేసి ఎస్పీ ని సస్పెండ్ చేయాలని పీలేరులో ప్రజా సంఘ నాయకులు డిమాండ్ చేశారు.నేడు పీలేరు పట్టణంలో ఏఐటీయూసీ కార్యాలయంలో బాస్ జిల్లా నాయకులు ముల్లంగి కృష్ణయ్య అధ్యక్షతన పీలేరు ప్రజా సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బీసీ హక్కుల పోరాట సమితి ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు ఎద్దుల మహేష్ యాదవ్, భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు, ఏపీ ఎమ్మార్పీఎస్ ఉమ్మడి చిత్తూరు జిల్లా కన్వీనర్ ముల్లంగి చంద్రయ్య,మాల మహానాడు ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రం నారాయణ, ఎమ్మార్పీఎస్ పీలేరు నియోజకవర్గం ఇంచార్జ్ గండికోట వెంకటేష్, సిపిఐ నాయకులు టిఎల్ వెంకటేష్, ఎమ్మెస్పీ జిల్లా నాయకులు ఎన్. సుధాకర్ బాబు మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున ,రాష్ట్ర గిరిజన సమైక్య జిల్లా కన్వీనర్ కిల్లా విజయ్ కుమార్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమృతేజ



, ఏఐటీయూసీ నాయకులు నరసింహులు ,బిస్మిల్లా ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బోదేశా వలిలు హాజరయ్యారు. ప్రస్తుతం పిటిఎం శివప్రసాద్ కు కోలార్ ఆసుపత్రి నందు అత్యవసర విభాగంలో చికిత్స అందిస్తున్నారు. శివ ప్రసాద్ అనారోగ్య సమస్యకు పోలీసు డిపార్ట్మెంట్ నైతిక బాధ్యత వహించి ఉద్యమకారులపై అక్రమంగా బనాయించిన కేసులను ఎత్తివేయాలని వీరు కోరారు. ఈ కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు చీకటి పల్లి రామాంజులు, అమృతపురి శ్రీనివాసులు ,ఎర్రబల్లి మల్లికార్జున, నాగేశ్వరరావు, మద్దెల రమేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# శరత్ కుమార్ రాజు ఆధ్వర్యంలో మెగా పేరెంట్-టీచర్ మీటింగ్

రాజంపేట ,మేజర్ న్యూస్: రాజంపేటలోని శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ గురువారం ఘనంగా మెగా పేరెంట్–టీచర్ మీటింగ్ 2.0 ని విజయవంతంగా నిర్వహించినారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు పాఠశాల అధికారుల మధ్య సంబంధాన్ని బలోపేతం చేయడం ఈ కార్యక్రమం లక్ష్యం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మన్నూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కుళ్లాయప్ప హాజరయ్యారు, ఆయన పిల్లల విద్యా ప్రయాణంలో క్రమశిక్షణ, భద్రత మరియు తల్లిదండ్రుల బాధ్యతపై తన ప్రేరణాత్మక మాటలతో అందరినీ ప్రేరేపించారు. ఆయన హాజరు సమావేశానికి అపారమైన విలువ మరియు ప్రోత్సాహాన్ని జోడించింది. ఈ కార్యక్రమానికి శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ యొక్క చైర్మెన్ కొండూరు శరత్ కుమార్ రాజు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ కొండూరు శరత్ కుమార్ రాజు మాటలాడుతూ భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న పిల్లలను పెంచడంలో తల్లిదండ్రుల ప్రమేయం మరియు పాఠశాల సహకారం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ శంకర్ రాజు మాటలాడుతూ విద్యాపరమైన నైపుణ్యం మరియు విలువ ఆధారిత విద్య పట్ల పాఠశాల యొక్క నిరంతర నిబద్ధత గురించి ప్రత్యేకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మన్నూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కుళ్లాయప్ప విద్యార్థుల పురోగతి సమీక్షలు, ఇంటరాక్టివ్ సెషన్‌లు, సైబర్ భద్రత, మాదకద్రవ్యాల నివారణ, ఆరోగ్యం వంటి విషయాల గురించి వివరించారు మరియు “తల్లి పేరు మీద ఒక చెట్టును నాటండి” అనే ప్రతీకాత్మక కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా రైతులను సన్మానించి గౌరవించారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ కొండూరు శరత్ కుమార్ రాజు , సీఈవో శంకర్ రాజు , మానేజింగ్ డైరెక్టర్ కొండూరు భారత్ కుమార్ రాజు , ప్రిన్సిపల్ ప్రభాకర్, ఉపాధ్యాయులు, విధ్యార్థిని, విధ్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# కాలి నడక భక్తులకు కుక్కలు దొడ్డి వద్ద అటవీ అధికారుల ఆంక్షలు




**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** పాదయాత్ర చేపడుతున్న సందర్భంగా శ్రీవారి కొండకు కాలి నడకన తిరుమలకు వెళ్లే పాదాచారులకు ఉమ్మడి జిల్లా సరిహద్దు గ్రామమైన కుక్కలు దొడ్డి వద్ద అటవీ శాఖ అధికారులు రెవెన్యూ అధికారులు పోలీసులు భక్తులకు ఆంక్షలను విధించారు. ఈ సందర్భంగా దాదాపు వెయ్యి మంది పైగా పాదయాత్ర చేపట్టి కుక్కల దొడ్డి ప్రాంతానికి చేరుకోగా ఆ ప్రాంతానికి సంబంధిత అటవీశాఖ అటవి శాఖ రెవెన్యూ శాఖ ఫారెస్ట్ అధికారులు కొన్ని ఆంక్షలను జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలను భక్తులకు చదివి వినిపించారు. ఈ సందర్భంగా అటవీశాఖ అధికారులు భక్తులతో మాట్లాడుతూ పాదయాత్రను అడ్డుకోవడం లేదని అయితే అన్నమయ్య కాలిబాట వెళ్లే ప్రాంతంలో ఒక ఏనుగు తన పిల్లలతో సంచరిస్తూ ఉన్నదని ఒకవేళ తెలియక ఆ ప్రాంతానికి వెళితే ఇటీవల 3 నెలల క్రితం రైల్వే కోడూరు మండలం ఉర్లగడ్డ పోడు అటవీ ప్రాంతంలో ఏనుగుల మంద ఉండడంతో ఒక్కసారిగా భక్తులపై దాడి చేయడంతో దాదాపు ముగ్గురు చనిపోయి ఇద్దరికి తీవ్ర గాయాలైన సందర్భాలను భక్తులకు ఫారెస్ట్ అధికారులు తెలిపారు. నీటి అవసరతల ను దృష్టిలో ఉంచుకొని ఏనుగులు మంద అక్కడికి వచ్చి ఉంటాయని ఒకవేళ తెలియక భక్తులెవరైనా ఆ ప్రాంతానికి వెళ్లే జరగరాని సంఘటనలు జరిగితే ప్రాణ నష్టం జరుగుతుందని ఈ విషయాన్ని అన్నమయ్య జిల్లా అటవీ శాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు వచ్చాయని దయతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగ కూడదని తాము కూడా జాగ్రత్తలు పాటిస్తున్నామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు చెందిన బాలుపల్లి కోడూరు అటవీశాఖ అధికారులు, రైల్వే కోడూరు సిఐలు , ఎస్సైలు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బత్యాల భవన్ ఆధ్వర్యంలో పోకల సుబ్బరాయుడు కుటుంబీకుల అన్నసంతర్పణ

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు టౌన్ బలిజ వీధిలోని గంగ మిట్ట వద్ద శ్రీ గంగమ్మ తల్లి జాతర కమిటీ. శ్రీ గంగమ్మ తల్లి బత్యాల భవన్ కళ్యాణ్ మండపం వారి ఆధ్వర్యంలో పోకల సుబ్బరాయుడు కుటుంబీకుల అన్న సంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్న కోడూరు పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సిహెచ్ రమేష్ బాబు రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రసంయుక్త కార్యదర్శి మందల నాగేంద్ర గంగమ్మ తల్లి భక్తాదులు.పాల్గొన్నారు.

## అసిస్టెంట్ ఇంజనీర్ బదిలీని తట్టుకోలేక బలవన్మరణం




**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గం లోని ఓబులవారిపల్లి మండలం బాలిరెడ్డి పల్లెలో గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న అసిస్టెంట్ ఇంజనీర్ ఎస్ ఎస్ రాజేశ్వరి (32) బదిలీని తట్టుకోలేక మృతి చెందినట్లు తెలిసింది. మృతురాలు బాల్రెడ్డిపల్లి సచివాలయంలో అసిస్టెంట్ ఇంజనీర్గా పనిచేస్తూ ఇటీవల బదిలీలలో భాగంగా సుండుపల్లికి బదిలీ కావడంతో దీనిపై విరక్తి చెంది బలవన్మరణానికి గురైందని తోటి సిబ్బంది తెలిపారు. అయితే మృతురాలు ప్రొద్దుటూరు రామేశ్వరం ఏరియాకు చెందినట్లు తోటి సిబ్బంది తెలిపారు. అవివాహిక రైల్వేకోడూరు పట్టణంలోని ప్రధాన రహదారిలో నివాసం ఉంటూ ఉండేదని సిబ్బంది తెలిపారు. కారణాలు అయితే మృతి గల కారణాలు తెలియ రావాల్సి ఉంది. స్థానిక ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చి పంచనామా చేస్తారని వారు తెలిపారు.

## 16న మండల ఉపాధ్యక్ష 1 ఎన్నిక



**సంబేపల్లి మేజర్ న్యూస్ :** సంబేపల్లి మండల ఉపాధ్యక్షు1 కొరకు ఈనెల 16న ఎన్నిక ప్రక్రియచేపడుతున్నట్లు ఎంపీడీవో రామచంద్ర గురువారంతెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఎన్నిక ప్రక్రియ నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలియజేశారు. ఇటీవల. మండల ఉపాధ్యక్ష 1 కు గుట్టపల్లి ఎంపీటీసీ అభ్యర్థి పొత్తూరి రవీందర్ నాయుడు రాజీనామా చేయడంతో ఎన్నిక ప్రక్రియ అనివార్యం అయినట్లు తెలిపారు. 16వ తేదీ మండలంలోని 11 మంది ఎంపిటీసీ సభ్యులు హాజరుకావాలని తెలియజేశారు ఈ సందర్భంగా సభ్యులకు సమాచారాన్ని చేరవేశామన్నారు. 16వ తేదీ ఎన్నిక ప్రక్రియను చట్టపరంగా చేపట్టి ఉపాధ్యక్షు1 ఎన్ను కొనడం జరుగుతుందన్నారు.

## తిరుమల రాయిని గుట్టపై వైభవంగా గురు పౌర్ణమి పూజలు



**సంబేపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నారాయణరెడ్డి గారి పల్లి పంచాయతీ కైలాసపడానికి సమీపంలో తిరుమల రాయుని గుట్టపై కొలువై ఉన్న తిరుమల రాయునికి గురువారం గురుపౌర్ణమి సందర్భంగా ఉదయం ఆలయ అర్చకులు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు అభిషేకాలు చేశారు స్వామివారికి పూజా సామాగ్రిని ముద్దినేని వడ్డేపల్లికు చెందిన మదనపల్లి కృష్ణయ్య దంపతులు అందజేశారు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఆలయం వద్ద గ్రామ ప్రజలే కాకుండా ఇతర గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు ఆలయం వద్ద భజనలు చేశారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో అన్నదానం

**-లయన్స్ క్లబ్ సేవలు ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి**

**-రీజనల్ చైర్మన్ లయన్ షేక్.మహమ్మద్**



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో గురువారం నాడు రాయచోటి వాస్తవ్యులు ఊటుకూరి కిరణ్ కుమార్ కుమార్తె మనస్వి మొదటి పుట్టినరోజు సందర్భంగా ఆయన ఆర్థిక సహాయంతో భవిత కేంద్రంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అధ్యక్షుడు లయన్ పి శ్యామ్ తెలిపారు. అనంతరం దాత ఊటుకూరి కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఈ రోజు నా కుమార్తె మనస్వి మొదటి పుట్టినరోజు సందర్భంగా నా వంతుగా ప్రజలకు ఉపయోగపడే సేవ చేయాలనే ఉద్దేశంతోనే ఈ రోజు లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో భవిత కేంద్రం నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, అలాగే రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి నా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజనల్ చైర్మన్ లయన్ షేక్ మహమ్మద్,మాజీ అధ్యక్షుడు లయన్ పి.శివారెడ్డి,కోశాధికారి లయన్ కె.మనోహర్ రాజు,లయన్ షంషీర్ వలి,భవిత కేంద్రం సిబ్బంది జనార్దన్,త్రిలోక్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల పాలిట కల్ప తరువు -తల్లికి వందనం : వేంపల్లి అబ్దుల్ ఖాదర్




**కలికిరి మేజర్ న్యూస్:**విద్యార్థుల పాలిట కల్పతరువు తల్లికి వందనం అని ప్రముఖ కవి వేంపల్లి అబ్దుల్ ఖాదర్ అన్నారు. స్థానిక ఇండియన్ పబ్లిక్ స్కూల్ నందు జరిగిన మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ కు డాక్టర్ వేంపల్లి అబ్దుల్ ఖాదర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లికి వందనం ద్వారా పొందిన సొమ్మును ప్రతి తల్లి తన బిడ్డ భవిష్యత్తు కొరకు వినియోగించాలని అన్నారు. అనంతరం కరస్పాండెంట్ జి సుజాత మాట్లాడుతూ విద్య, వైద్యం రెండు కళ్ళలాంటివని విద్య కోసం ఎంత ఖర్చు చేసినా అది దేశ భవిష్యత్తును నిర్దేశిస్తుందని తెలిపారు. డైరెక్టర్ వై ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రతి బిడ్డకు తల్లి మొదటి గురువు అని అందుకే ఈ కార్యక్రమం పేరు తల్లికి వందనం అని పెట్టి ప్రభుత్వం ధనాన్ని విద్య కోసం వెచ్చించి అభివృద్ధిని ఆకాంక్షిస్తుందని అభివర్ణించారు. వివిధ రకాల పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది షాహినా, నాగజ్యోతి, అనూష, అశ్రఫ్, అమీర్, నీలోఫర్ తదితర ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు, 250 మంది తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



**వీరబల్లి, మేజర్ న్యూస్:** గురుపౌర్ణమి వేడుకలు గురువారం స్థానిక షిర్డీ సాయి మందిరంలో ఘనంగా నిర్వహించారు.వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు పూలాభిషేకం చేశారు. అనంతరం భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు.ఆలయం అంతా సాయి నామ స్మరణతో మార్మోగింది. వచ్చిన భక్తులకు హోటల్ మణి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు జగన్ మోహన్ రాజు,మల్లేష్, నాగమల్ రెడ్డి, పోలు ధర్మారెడ్డి, హరినాథ్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, విఆర్డియోస్ సురేంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల హై స్కూల్‌లో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి ,ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరవ శ్రీధర్



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు మండలం, బుడుగుంట పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల హై స్కూల్ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు - ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఎంతో ఉత్సాహంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి మరియు ప్రభుత్వ విప్ రైల్వే కోడూరుఎమ్మెల్యేఅరవశ్రీధర్‌హాజరయ్యారు. ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం పథకం విద్యార్థులకు మేలు చేకూర్చేలా రూపొందించబడిందని తెలిపారు. గతంలో ఇంటికి ఒక్క బిడ్డకే పరిమితమైన ఈ పథకాన్ని, ఇప్పుడు ఇంట్లో ఉన్న ప్రతి చదువుకునే విద్యార్థికి విస్తరించి, విద్యారంగ అభివృద్ధికి చంద్రబాబునాయుడుగట్టిబాటవేస్తున్నారని అన్నారు. అరవ శ్రీధర్ మాట్లాడుతూ తన రాజకీయ జీవితానికి మార్గదర్శకుడైన ముక్కా రూపానంద రెడ్డి తన అభివృద్ధికికార



కుడనిచెప్పారు. విద్యార్థులుతల్లిదండ్రులు, ఉపాధ్యాయులను గౌరవించి, వారి ఆశయాలను నిలబెట్టే విధంగా చదువులో రాణించాలని సూచించారు. ఈ సందర్భంగా జూనియర్ కళాశాల విద్యార్థులకు స్కాలర్షిప్‌లు ముక్కా రూపానందరెడ్డి,అరవశ్రీధర్‌చేతుల మీదుగా అందజేశారు. కళాశాల, హై స్కూల్ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులుకూటమి నాయుకులు ఈ కార్యక్రమంలో పాల్గొని సభను విజయవంతంగా నిర్వహించారు.



## తల్లిదండ్రుల తర్వాత విద్యార్థులకు గురువులదే గురుతర బాధ్యత




మెగా పేరెంట్స్ మీటింగులో తల్లిదండ్రుల సందడి...

**రాజంపేట, మేజర్‌న్యూస్:** తల్లిదండ్రుల తర్వాత విద్యార్థులకు గురువుల దే గురుతర బాధ్యత అని ప్రధానోపాధ్యాయు రాలు భారతి అన్నారు. రాజంపేట మండలం కొత్త బోయినపల్లి ఎస్ జె ఎస్ ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మెగా పేరెంట్స్ డే సెలబ్రేషన్స్ వేడుకగా జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లి తండ్రి గురువు దైవం అని పెద్దలన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థిని విద్యార్థులు తమ విద్యా సాధనలో మంచి ప్రావీణ్యత సంపాదించి ఉన్నతమైన ఫలితాలు సాధించి వారు అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తల్లిదండ్రులను తరగతి గదిలో కూర్చోపెట్టిమెగా పీటీఎం 2.0 కార్యక్రమం వీడియోలను ప్రదర్శించగా,విద్యార్థులు,తల్లిదండ్రులు శ్రద్ధగా తిలకించారు. ఈ సందర్భంగా వేదిక పై విద్యార్థి ని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్య క్రమాలు అలరించాయి. విద్యార్థిని విద్యార్థులకు చిత్రలేఖనం, వకృతం,వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వారి తల్లిదండ్రులకు కూడా క్రీడాపోటీలు నిర్వహించి కువైట్ ఒడియ రాజు ల సంఘం అధ్యక్షుడుతురకవెంకటసుబ్బయ్యసహకారముతోగెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం గావించారు. అన్నమయ్య జిల్లా స్థాయిలో అమ్మకి వందనం చిత్రలేఖనం పోటీలో విజేతగా నిలిచిన పదవ తరగతికి చెందిన మల్లీశ్వరి, గత పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మండల స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో షైనింగ్ స్టార్ గా నిలిచిన ఫినిహాస్ లను అభినందించారు. పాఠశాల ప్రాంగణం లో విద్యార్థుల తల్లిదండ్రులతోమొక్కలనునాటారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులు గోపాలరావు,చలమయ్య, మురళి,పెంచలరావు, ఉపాద్యాయులు ఓబులేసు, పి.జనార్ధన్,బి.శేషగిరి,ఎస్.వి.రామరాజు, ఏ.శివ ప్రసాద్ గౌడ్, యస్.ప్రభాకర్ రావు,యం.చెన్న కేశవులు, పి.విజయ బాస్కర్, శ్రీరాములు,అనిల్ కుమార్,విరాజయ్య, అమరావతి,ప్రణవి, సువర్ణ సుందరి,మధురవాణి,దార్ల శ్రీనివాసులు ఆచారి,ప్రశాంత్‌పాల్గొన్నారు.



## గురుపౌర్ణమి సందర్భంగా అగ్రహారంలో ప్రత్యేక పూజలు



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** ఓబులవారిపల్లి గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఓబులవారిపల్లె మండలం మంగంపేట అగ్రహారం ఆర్ఆర్-2 నందు ప్రత్యేక పూజలో పాల్గొన్న డిఆర్సిసి సభ్యులు, రాయలసీమ బూత్ కమిటీ అధ్యక్షులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో గల్లా శ్రీనివాసులు,బాల,గురసాలదినేష్, యానాది, మనోజ్, రాఘవ రెడ్డి,కరిముల్లా, రమేష్, సాయి,సోమ శేఖర్, బత్తల హరిపాల్గొన్నారు.

## షిరిడి సాయి జూనీయర్ కాలేజ్‌లో ఉపాధ్యాయ విద్యార్థుల ఆత్మీయ సమావేశం



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయ విద్యార్థుల ఆత్మీయ సమావేశం తల్లికి వందనం కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించిన ఆంధ్రరాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కికృతజ్ఞతలు తెలియజేసూ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు గ్రామంలోని షిరిడి సాయి జూనీయర్ కాలేజ్‌లో నిర్వహించి అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా ఆహ్వానించిన కాలేజీ ప్రిన్సిపాల్ చంగల్ రాజుకి ఉపాధ్యా యులందరికీ నా యొక్క వందనాలుతెలియజేస్తూ కాలేజీ విద్యార్థులకు మాదక ద్రవ్యాలకు అలవాటు పడ్డ వారిని ఉద్దేశించిబాల్య వివాహాలు అరికట్టుట కొరకు విద్యార్థులయొక్క తల్లిదండ్రులకు అవగాహన కల్పించిన వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆంధ్రరాష్ట్రఅధ్యక్షుడు షేక్ మస్తాన్ సాహెబ్. ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నవారు ఆంధ్రరాష్ట్ర మహిళా విభాగము అధ్యక్షురాలు సయ్యద్ మెహతాజ్ బేగం. రాయలసీమ జోన్ ఇంచార్జ్ యాంటీ కరప్షన్ సెల్ దస్తగిరి విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అందరూ పాల్గొనడం జరిగినది.



## పండుగ వాతావరణంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశాలు

**నందలూరు,మేజర్‌న్యూస్ :** మండలంలోని నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ అధ్యక్షతన గురువారం నిర్వహించిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం పండుగ వాతావరణంలో జరిగింది. నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ ముఖ్యఅతిథిగా విచ్చేయగా మండల విద్యాశాఖ అధికారి అనంతకృష్ణ ఆత్మీయ అతిథిగా విచ్చేశారు. పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్షులు తిరుపాలు, ఉపాధ్యక్షురాలు విజయ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రధానో పాధ్యాయులు గంగనపల్లి వెంకట రమణ మాట్లాడుతూ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం... బడివైపు ఒక అడుగు... అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహిస్తోంద న్నారు. తల్లికి వందనం పేరుతో నిర్వహించిన



ఈ కార్యక్రమం అత్యంత ఆహ్లాదకర వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్‌జంబూసూర్యనారాయణ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తమవంతుగా సహాయపడతామని, హైస్కూల్లో ఏర్పాటైన బాలికల జూనియర్ కళాశాల అభివృద్ధికి, ప్రచారానికి తమ వంతుగా కృషి చేస్తామని పేర్కొన్నారు. మంచి ప్రతిభ సాధించిన విద్యార్థిని విద్యార్థులకు త్వరలోనే బహుమతి ప్రదానం తన సొంత నిధులతో చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గ్లోరీ కిరణ్ ఉజాల , నాగిశెట్టి లక్ష్మీనారాయణ, బోగా వెంకట సుబ్బయ్య, విజయ కుమారి, గొంటు ముక్కుల వెంకటరమణ, శిల్పి ఆనందాచారి , జీవి ప్రసాదరావు, మస్తాన్ , గీత, గౌరీ , ఆర్ వి రమణమ్మ, జ్యోతి ప్రియ, షాకీర్ హుస్సేన్, పెంచలయ్య, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అనంతరంతల్లిదండ్రులకు నిర్వహించిన వివిధ రకాల పోటీలలో విజేతలైన వారికిప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు బహుమతులను పంపిణీ చేసి అందరికీ భోజనాలుఏర్పాటు చేశారు. అంతకుమునుపు పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో తల్లిదండ్రులను ఆకట్టుకున్నారు. సాయిశ్రావ్య,అఖిలఅనే విద్యార్థులు తమ ప్రసంగాలతో తల్లిదండ్రులను అలరించారు. స్కౌట్ విద్యార్థులు పాల్గొన్నారు

# పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో మోహన్ రెడ్డి



**సిద్ధవటం మేజర్ న్యూస్** : టీచర్స్ పేరెంట్స్ పరస్పర సహకారంతో విద్యార్థులకు అండగా నిలిస్తే అద్భుత ఫలితాలు సాధించవచ్చునీ సిద్ధవటం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి తెలియజేశారు. గురువారం నాడు గురు పౌర్ణమి సందర్భంగా సిద్ధవటం మండలం జ్యోతి గ్రామం స్కూలు నందు నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బాగు చేయడానికి మంచి ఆలోచన ఉన్న మంత్రి నారా లోకేష్ మనకు దొరికారని, ప్రచారం కంటే విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించేందుకు ప్రభుత్వంసిద్ధంగాఉందని, తల్లికి వందనం పేరుతో ప్రతి ఇంటిలో ప్రతి చిన్నారి చదువుకునేలా ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని ఆయన తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు

# వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురుపౌర్ణమి వేడుక



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** పట్టణంలోని వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు యన్.క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ వేదవ్యాసుడు ఆదిగురువులలో అత్యంత విశిష్ట స్థానాన్ని అధిరోహించినవారు. కనుకనేగురు పౌర్ణమిని, వ్యాసపౌర్ణమిగా అభివర్ణించ బడిం ద న్నారు. వ్యాసం అంటే వ్యాప్తం కావడం మనవివేకం అన్నది వ్యాప్తి కావాలన్నారు. వివేకంఅంటే ఏదిమంచి,ఏదిచెడు శాస్త్రీయ ంగా చెప్పేది వివేకంఅంటే ఏది శాశ్వతం, ఏది అశాశ్వతం అన్నది తెలియజేసేదేన న్నారు. గురుపౌర్ణమి అన్నది సకల గురువుల కూ అంకితమైనద న్నారు. తల్లితండ్రు లందరికీ, ఆచార్య గురు దేవుళ్ళందరికీ గురు పౌర్ణిమ శుభాకాంక్షలు తెలిపారు. గురువులు దైవంతో సమానమని, గురువులను గౌరవిస్తే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుంద న్నారు. గురువులు చెప్పేపాఠాలు, సందేశాలను చక్కగా అవగాహన చేసుకుని బంగారు భవి ష్యత్తుకుబాటలువేసుకోవాలని పిలుపునిచ్చారు.

# భాకరాపేట ఎల్లమ్మ తల్లికి బోనాలు



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** కడప చెన్నై జాతీయరహదారిలోనిపెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట సమీపంలో వెలసిన శ్రీ ఎల్లమ్మ అమ్మవారికి గురువారం ఉదయం మహిళలు బోనాల సమర్పించారు మొదట గ్రామంలోనిగ్రామదేవతగంగమ్మ అమ్మవారికి ప్రత్యేకపూజలునిర్వహించికాలినడకన మహిళలు నడుచుకుంటూ ఎల్లమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించారు ఈ సందర్భంగా గ్రామపెద్దలుమాట్లాడుతూపెద్దల సాంప్రదాయంప్రకారంప్రతి ఏటా ఎల్లమ్మ అమ్మవారికి భక్తిశ్రద్ధలతోబోనాలసమర్పిస్తామని సకాలంలో వర్షాలు పడి ప్రతి రైతు పంటలు భోగ భాగ్యాలతోసిరిసంపదలతోపంటలు పొందాలని అమ్మవారిని వేడుకున్నామని అన్నారు ఈకార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు, పిల్లలు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు,



# అజ్ఞానాన్ని పారద్రోలి...విజ్ఞానాన్ని పెంచేవారే గురువులు

– వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ వెల్లడి – అమచెరువుమిట్ట షిర్డీసాయి ఆలయంలో ప్రత్యేక పూజలు



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** మానవ జీవిత చరితార్థానికి, భగవదర్శనానికి బాటలు వేసే వారే గురువులు,గురువుని త్రిమూర్తి స్వరూపంగా భావిస్తామని మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్‌అహమ్మద్ పేర్కొన్నారు. గురుపూర్ణిమ,ఆషాడ పూర్ణిమ, వ్యాసపూర్ణిమ,ఇలా ఏ పేరుతో పిలుచుకున్నా ఎంతో పవిత్రమైందని గురుపౌర్ణమి సందర్భంగా గురువారం మదనపల్లె శేషాచల నగర్‌షిర్డీసాయిబాబా ఆలయంలో నిర్వహించిన పూజ కార్యక్ర మంలో నిస్సార్ అహమ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు ఆలయం వద్ద ఘనంగా స్వాగతం పలికారు. దర్శన ఎర్పాట్లు తోపాటు ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం నిర్వహిం చిన అన్నదాన కార్యక్రమంలోపాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా గురువు విశిష్టతను నిస్సార్ అహమ్మద్ వివరిం చారు. గురువులకు గురువు గాఖ్యాతిగడించినమహనీయుడు వ్యాస మహర్షి అని,ఆషాఢ పూర్ణిమను గురుపూజతో ఉత్సవం చేయటం భారతీయసంస్కృతిలో భాగమైందనివెల్లడించారు. అజ్ఞాన మనే చీకటిని తొలగించ్చి,నమనే జ్యోతిని వెలిగించేవారే గురువు,మనం జన్మించిన తరువాత మన కన్న తల్లిదండ్రులు ప్రథమ గురువులు కాగా మిగిలిన జీవితంమొత్తం మార్గనిర్దేశనంచేసేవారేగురువుఅని,సమస్తప్రకృతిలో నిండిజానాన్ని, ప్రేమనుపంచటానికిగురువులుఎల్లప్పుడూసిద్ధంగాఉంటారని,ఆ మహత్తర జ్ఞానాన్ని అందుకోవటానికి శిష్యులకు చిత్తశుద్ధిఅవసరమన్నారు. ఈకార్యక్రమంలోకౌన్సిలర్ శివారెడ్డి,అనిల్ కుమార్ రెడ్డి,బయ్యారెడ్డి, మధు,కృష్ణారెడ్డి,విశ్వనాథరెడ్డి,వెంకట్‌రెడ్డి,శ్రీనివాసులు,ఆనంద, వేణు గోపాల్‌రెడ్డి,శ్రీకాంత్,యూనస్,అబ్దుల్లా, జబివుల్లా,సాదిక్ పాల్గొన్నారు.

# ఘనంగా మెగా పేరెంట్స్ మీటింగ్



**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** మెగా పేరెంట్స్ మీటింగ్. బిపి శేషయ్య సంస్కృత పాఠశాల మరియుఎస్ బి వీడి పాఠశాల యందు తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం జరిగింది. సంస్కృత పాఠశాల యందు జరిగిన సమావేశంలో ఎంపీడీవో జయశ్రీ , మండల స్పెషల్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ , ఏవో శ్రీధర్ రెడ్డి, ఆర్డబ్ల్యూసీఈ దినేష్ కుమార్, పుల్లంపేట గ్రామ సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ వీవర్స్ వింగ్ ప్రెసిడెంట్ పార్థసారథి, నగదు ప్రైస్ భోగా వెంకట్రామయ్య , హెచ్‌ఎం వరదారెడ్డి సార్ , జాబ్ అధ్యాపక బృందము తల్లిదండ్రులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు. పదో తరగతిలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు పై రెండు పాఠశాల నందు బోగా వెంకట్రామయ్య కుటుంబం 47 వేల రూపాయలు నగదును పంపిణీ చేయడం జరిగినది. అనంతరం ఎంపీడీవో జయశ్రీ సర్పంచ్ చేతుల మీదుగా మొక్కలను నాటడం జరిగినది. ఎంపీడీవో ప్రసంగిస్తూ



విద్యార్థులు బాగా చదివి కష్టపడి భవిష్యత్తులో గొప్పవారు కావాలని కోరుకున్నారు. ఎస్ బి వి డి ఉన్నత పాఠశాల యందు జరిగిన సమావేశంలో కరస్పాండెంట్ నూకల శ్రీరాములు , సభా వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ చలమయ్య , హెడ్మాస్టర్ మురళీమోహన్ రెడ్డి , నూకల శ్రీహరి , సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓ మొదలైన వాళ్ళు పాల్గొన్నారు.

# పండుగలా మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ :తాటిగుట్ల శ్రీధర్ రెడ్డి



**వీరబల్లి మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవంణంలో హెడ్ మాస్టర్ రెడ్డయ్య అధ్యక్షతన జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ పండుగవాతావరణంలా జరిగిందని మండల సీనియర్ టిడిపి నాయకుడు తాటిగుట్ల శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీధర్ రెడ్డి, సుభాష్ రెడ్డి, విఆర్డిఎస్‌సురేంద్రారెడ్డిపాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఉపాధ్యాయులు బోదిస్తే మంచి ఫలితాలు రావని భావించిన ప్రభుత్వం తల్లి తండ్రుల భాగస్వామ్యం కూడ చేయడంతో మంచి ఫలితాలు సాధించవచ్చనే నెపంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. ఇలాంటి సమావేశాలు ఏర్పాటు చేయడం ద్వార క్రమశిక్షణ, విద్యాప్రగతి పెంపొందించవచ్చని తెలిపారు. అనంతరం ఐఐఐటి కిఎంపికైనపాఠశాలవిద్యార్థినిలు హప్స అలిఫా, సుహాన ఖానం లకు శ్రీధర్ రెడ్డి, సుభాష్ రెడ్డి చెరో పదివేలు బహుమానం అందించారు. రాబోయే కాలంలో స్కూల్ అభివృద్ధికి సహకరిస్తానని పారిశ్రామికవేత్త సుభాష్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం స్కూల్ కు ఒక తరగతికి టేబుల్స్ అందచేస్తానని తెలిపారు. సురేంద్రారెడ్డి మాట్లాడుతు షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ కు ఎంపికైన విద్యార్థినులను తోటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని రాణించాలని వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్‌రాయవెంకటరమణ,ఎస్సై నరసింహారెడ్డి,విశ్రాంతి ఉపాధ్యాయుడు శ్రీనివాసులు, రాంమోహనరెడ్డి,నాగ సుబ్బయ్య నాయుడు, వెంకటేష్ నాయుడు, తుమ్మల రమేష్,రామచంద్ర,స్కూల్ సిబ్బంది, పిల్లల తల్లి తండ్రులు,తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య...

దాసరిపల్లి జయ చంద్ర రెడ్డి..



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండలంలోని ఆదర్శ పాఠశాలలో గురువారం జరిగిన మెగా పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశంలో తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, కార్పొరేట్ స్థాయి సౌకర్యాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల చదువులకు పూర్తిగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. రాబోయే విద్యా సంవత్సరంలో 500 మార్కులకు పైగా సాధించే టెన్త్ విద్యార్థులకు నగదు బహుమతిగా ఇస్తాననిచెప్పడంతోవిద్యార్థులు,తల్లిదండ్రులు,అధ్యాపకులు, నాయకులు జయచంద్ర రెడ్డికి జయ జయ ద్వానాల పలికారు. స్కూల్ కమిటీ చైర్మన్ కృష్ణ కుమార్ రెడ్డి పాఠశాలకు సిమెంట్ రోడ్డు, తాగునీటి వాటర్ ప్లాంట్, పాఠశాల ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని కోరగా జయచంద్రారెడ్డి స్పందించి మంజూరుకు కృషి చేస్తానని గ్రామాల నుండి వచ్చే విద్యార్థులకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కూడా కల్పిస్తామని హామీఇచ్చారు. అనంతరంఆయన విద్యార్థులతో కలిసి సంపత్తి భోజనం చేశారు. తంబళ్లపల్లెనియోజకవర్గజనసేన ఇన్చార్జి పోతున్న సాయినాథ్, ఎమ్మార్వోప్రదీప్,ఎంపీడీవో హరి నారాయణ, ఎంఈఓ వెంకటరమణ, పాఠశాలప్రిన్సిపల్ కవిత, ఎఎస్ఐ హేమ సుందర్, టిడిపి నాయకులు సురేష్, కేవీ రమణ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# పండుగ వాతావరణంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం



## విద్యార్థుల తల్లితండ్రులకు ప్రత్యేక ఆహ్వానం - రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించి విద్యార్థులో దాగి వున్న ప్రతిభను వెలికి తీసి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం కె.రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో (మెగా పిటిఎం 2.0) మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి చిన్నారుల ప్రార్ధనా గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. కె.రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి గజమాల వేసి, కోలాటంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాన్ని పండుగ వాతావరణంలో మధుర స్మృతిలా నిలిచిపోయేలా నిర్వహించి పిల్లలు అభివృద్ధి చెందే అంశాలను గుర్తించి ఆ మేరకు అన్ని రంగాలలో శిక్షణ ఇచ్చి తద్వారా పిల్లలను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, హెచ్ ఆర్ డి మంత్రినారా లోకేష్ ఆధ్వర్యంలో గత ఏడాది కాలంలో విద్యా వ్యవస్థలో ఉన్న లోపాలను ప్రక్షాళన చేయడంతో పాటు అనేక మార్పులు తీసుకొచ్చి ప్రైవేటు స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్ది పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు రెండు కోట్ల మంది తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సమావేశాలలో పిల్లలకు సంబంధించి తల్లిదండ్రులు- ఉపాధ్యాయుల కలిసి పిల్లల అభివృద్ధి చెందడానికి సంబంధించిన అనేక విషయాలను చర్చించుకోవడం జరుగుతోంద న్నారు. ఇలాంటి కార్యక్రమాలను గతంలో ప్రైవేటు పాఠశాలల్లో ఉండేదని ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఏర్పాటు చేయడం జరిగిందని ఇది శుభ పరిణామన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన యూనిఫామ్ కిట్లను, ప్రస్తుత ప్రభుత్వం సరఫరా కిట్లను యూనిఫామ్ ను తల్లితండ్రులు గమనించాలన్నారు. మన ఇంటిలో తల్లిదండ్రులు కల్పించే నాణ్యమైన భోజనం, చదువు, తదితర నాణ్యమైన వసతులు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసు కుంటుందన్నారు. పిల్లలను క్రమశిక్షణతో పెంచే విధంగా తల్లిదండ్రులు కూడా వారిపై దృష్టి సారించాలన్నారు. మాదకద్రవ్యాల బారిన పడకుండా అన్ని రకాల ముందస్తు జాగ్రత్తచర్యలుతీసుకోవాలనిమంత్రిసూచించారు. ముఖ్యంగా సెల్ ఫోన్ లో యూట్యూబ్, గూగుల్, సినిమాల ప్రభావానికి బానిస కాకుండా చూడాలని తల్లిదండ్రులకు మంత్రి హితువు పలికారు. డ్రగ్స్ నివారణకు ప్రభుత్వం చర్యలతో పాటు తల్లితండ్రులు సహకరిస్తే డ్రగ్స్ నివారణ చేయుటకు మరింత సులభతరం అవుతుందని మంత్రి అన్నారు. గతంలో పిల్లలను పోషించడం కోసం తల్లిదండ్రులకు చాలా కష్టంగా ఉండేదని అలాంటిది ఇప్పుడు ప్రభుత్వమే పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని తల్లికి వందనం పేరుతో సంవత్సరానికి 15 వేల రూపాయలు, రెండు జతలు స్కూల్ యూనిఫామ్, షూస్, పుస్తకాలు, మధ్యాహ్న భోజనం పథకం కింద సన్నబియ్యంతో కూడిన మంచి ఆహారాన్ని తదితర అనేక సంక్షేమ కార్యక్రమాలనుచేపట్టడం జరుగుతున్నదని మంత్రి వివరించారు. అంతేకాకుండా వీటిని సక్రమంగా నిర్వహించుటకు తల్లిదండ్రులనే స్కూల్ కమిటీ సభ్యులుగా ఎంపిక చేసి అవినీతికి ఆస్కారం లేకుండా విజయ వంతంగా చేపట్టడం జరుగుతున్నదన్నారు. ఇలా విద్యా వ్యవస్థలో సమూలన మార్పులు తీసుకురావడానికి ఈ కూటమి ప్రభుత్వం పని చేస్తున్నదని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో తల్లిదండ్రులు- ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం (మెగా పిటిఎం 2.0) కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థుల ప్రతిభను పటిష్టం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రతి విద్యార్థి పాఠ్యాంశాల ప్రగతితో పాటు, విద్యార్థుల్లో దాగివున్న నైపుణ్యం, ఆటలు, క్రీడలు లాంటి విన్యాసాలలో ప్రావీణ్యత, తోటి విద్యార్థులతో ప్రవర్తన, భావవ్యక్తీకరణ, పరస్పర సహకారం, నాయకత్వ లక్షణాలు తదితర విషయాలన్నింటినీ క్షుణ్ణంగా అధ్యయనం చేసి విద్యార్థులను అభివృద్ధి పథంలో నడిపించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలంటే తల్లిదండ్రులు పిల్లలకు ఏ విషయంలో ఏ ప్రతిభవంతు గుర్తించి దానిని ప్రోత్సహించాలని తెలిపారు. అలాగే పిల్లలు కూడా వారికి నచ్చిన విషయంలో బేసిక్స్ నుంచి సంపూర్ణంగా అర్థమయ్యే విధంగా చదువుకోవాలని, అలాగే ఫెయిల్యూర్స్ కు భయ పడకుండా, మనకు నచ్చిన రంగాన్ని ఎంచుకొని పట్టుదలతో ఎంచుకున్న రంగాన్ని సాధించేందుకు కృషి చేయాలనిఅన్నారు. అలాగే పాఠశాలల అభివృద్ధి, పిల్లలలో అభ్యాసనా సామర్థ్యం తదితర అంశాలను తల్లిదండ్రులతో చర్చించి వారి సూచనలను పరిగణలోకి తీసుకొని పిల్లల అభివృద్ధికి చర్యలు తీసు కోనున్నట్లు కలెక్టర్ వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు రెండు కోట్ల పైచిలుకు పిల్లలు, తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాన్ని ఒకేసారి నిర్వహించి విజయవంతం చేయాలని ప్రభుత్వం సూచించిందని ఈ మేరకు కార్యక్రమంలో పాల్గొన్న





తల్లిదండ్రులకు కలెక్టర్ అభి నందనలు తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు పచ్చదనం పెంచే విధంగా మొక్కలను నాటే ఉద్దేశంతో పిల్లలు తల్లి పేరుతో మొక్క నాటి వాటిని సంరక్షించే విధంగా వినూత్నమైన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పిల్లలు పాఠశాల ఆవరణంలో, పాఠశాల పరిసరాలలో, ఇంటి ఆవరణంలో మొక్కలను తల్లితండ్రుల పేరుతో నాటి వాటిని సంరక్షించాలని తద్వారా మొక్క ఎదుగుదల పర్యావరణానికి తోడ్పాటుని స్తుందన్నారు. అలాగే విద్యార్థులు తల్లిదండ్రుల పేరు నాటడం వలన వారు దానిని జాగ్రత్తగా సంరక్షించడం జరుగుతుందన్నారు. తల్లికి వందనం పథకంలో భాగంగా ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి ప్రభుత్వం వారి ఖాతాలలో నగదు జమ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం అందించిన సొమ్మును తల్లిదండ్రులు విద్యార్థినీ విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగించుకునే విధంగా చూడాలని అన్నారు. అనంతరం మంత్రి, కలెక్టర్ విద్యార్థులకు గ్రీన్ కార్డులుపంపిణీచేసి ప్రతిజ్ఞ చేయించారు. అంతకుముందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగముని రెడ్డి పాఠశాల ప్రగతి నివేదికను చదివి వినిపించారు. అనంతరం విద్యార్థులు తల్లిదండ్రుల పాదాలను కడిగి మాతృ భక్తి చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఇఓ సుబ్రహ్మణ్యం, ఎంఈఓలు బాలాజీ నాయక్, శివారెడ్డి, సమగ్ర శిక్ష సిఎంఓ కరుణాకర్, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కమిటీ చైర్మన్ సాలయ్య, ప్రాథమిక పాఠశాల చైర్మన్ శ్రీమతి మల్లమ్మ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్, పాఠశాల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

# విశ్వం సీబీఎస్సీలో ఘనంగా మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్




## - ముఖ్యఅతిథిగా హాజరైన తహసిల్దార్ ధనుంజయులు

**కురబలకోట,మేజర్ న్యూస్ :** అంగళ్లు వద్ద గల విశ్వం సీబీఎస్సీ పాఠశాలలో తల్లిదండ్రులు - ఉపాధ్యాయుల సమావేశం మెగా పీటీఎం 2.0 గురువారం ఘనంగా జరిగింది. తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల మధ్య ఒక మంచి చర్చకు వీలు కల్పించింది. ఈ కార్యక్రమం ప్రముఖులతో ప్రార్థనా గీతం మరియు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కురబలకోట తహసీల్దార్ ధనంజయులు హాజరయ్యారు. పేరెంట్ టీచర్ మీటింగ్ యొక్క ప్రాముఖ్యతను మరియు పిల్లల భవిష్యత్తును రూపొందించడంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని చెప్పారు. అదేవిధంగా కురబలకోట విఆర్ఓ ఎల్.మంజునాథ్ ప్రత్యక్ష సాక్షి పేరెంటుగా వ్యవహరించారు. భూమిని కాపాడటానికి మరియు గ్రీన్ ఇండియా స్ఫూర్తిని కొనసాగించడం కోసం ఉత్సాహంతో తల్లిదండ్రులు చెట్లను నాటి వనమహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పిల్లలు వారి తల్లులకు పుష్పగుచ్ఛాలు అందించడం ద్వారా కొనసాగింది. గురు పూర్ణిమ సందర్భంగా పిల్లలు తల్లుల పాదాలకు పూలు అర్పించి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. తల్లిదండ్రులు విద్యార్థుల అవసరాల కోసం ఉపాధ్యాయులతో సంభాషించారు. విద్యా సలహాదారు కాశయ్య సీబీఎస్ఈ పాఠ్యాంశాల ప్రాముఖ్యతను మరియు విశ్వం స్కూల్ సీబీఎస్ఈ యొక్క విజయవంతమైన విజయాల సంగ్రహావలోకనాన్ని వివరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జె.రోజ్లిన్ ప్రియ తల్లిదండ్రుల నిరంతర మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ జీవన్ కుమార్ ధన్యవాదాలతో కార్యక్రమం ముగిసింది. ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల మధ్య సహకారాన్ని పెంపొందించే మెగా పీటీఎం అద్భుతమైన విజయం సాధించడం పట్ల



చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల పెరుగుదల అభివృద్ధి కోసం తల్లిదండ్రుల సహకారంకావాలనిమేముఎదురుచూస్తున్నామని తెలిపారు. అద్భుతమైన విజయంతో ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల మధ్య సంఘీభావం మరియు సహకారాన్ని పెంపొందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

# ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా మదనపల్లెలో ఓపెన్ హార్ట్ సర్జరీ

## - డాక్టర్స్ బృందం చంద్రశేఖర్,హేమ ప్రియ,సులేమాన్ వెల్లడి - ఎన్టీఆర్ వైద్య సేవతో ఉచితంగా గుండె సంబంధిత వైద్యసేవలు

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పట్టణంలో ప్రసిద్ధిగాంచిన విశ్వ కిరణ్ ఆసుపత్రి నందు ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా అన్నమయ్య జిల్లాలో మొట్ట మొదటిసారిగా ఓపెన్ హార్ట్ సర్జరీ విజయవంతంగా నిర్వహించడం గర్వకారణంగా ఉందని డాక్టర్లు బృందం చంద్ర శేఖర్,హేమ ప్రియ,సులేమాన్‌లు స్పష్టం చేశారు. గురువారం స్థానిక విశ్వ కిరణ్ ఆసుపత్రి నందు ఓపెన్ హార్ట్ సర్జరీ చేసుకున్న రవిచంద్రతో కలసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ల బృందం మాట్లాడుతూ ఈ నెల 4వ తేదిన అనారోగ్యంతో ఆసుపత్రికి వచ్చిన బాధితుడు రవిచంద్ర (60)కి వైద్య పరీక్షలు నిర్వహించి ఓపెన్ హార్ట్ సర్జరీ చేయాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు. స్థానిక విశ్వ కిరణ్ ఆసుపత్రిలో మొదటిసారి అన్నమయ్య జిల్లాలో కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా ఎన్టీఆర్ వైద్య సేవ క్రింద అన్ని ఏర్పాట్లు చేసుకోని ఉచితంగా శస్త్రచికిత్స నిర్వహించడం జరిగిందని వెల్లడించారు. ఇది విజయవంతంగా పూర్తి చేయడం అన్నమయ్య జిల్లా వైద్య చరిత్రలో రికార్డు అన్నారు. ఇప్పటి వరకు ఓపెన్ హార్ట్ సర్జరీ కోసం తిరుపతి,బెంగుళూరు, చెన్నైవెళ్ళి4 నుండి 8 లక్షల రూపాయలు వరకు ఖర్చుచేసి చేయించుకోవడం సర్వసాధారణమని, అలాంటిది పేదలకు అందుబాటులో మదనపల్లిలో ఉచితంగా సర్జరీ చేయడం చాలా గర్వంగా ఉందన్నారు. సర్జరీ పూర్తి చేసిన 4 రోజులకే రోగి సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవడం తో గురువారం డిశ్చార్జ్ చేయడం జరిగిందని చెప్పారు. కావున ఈ అవకాశాన్ని నియోజకవర్గం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఓపెన్ హార్ట్ సర్జరీ చేసుకున్న బాధితుడు డి.రవిచంద్ర (60) మాట్లాడుతూ తమది పుంగనూరు మండలం తాటిమాకులపాళ్యం అని,తాను లారీ డ్రైవరుగా పనిచేస్తుంటానని పేర్కొన్నారు. తనకు




గుండెల్లో నొప్పిరావడంతో సంజీవిని ఆసుపత్రికి రాగా అక్కడి వైద్యులు పరీక్షించి సర్జరీ అవసరం ఉంటుందని సూచించడంతో విశ్వకిరణ్ ఆసుపత్రిలో ఎన్టీఆర్ వైద్య సేవను సంప్రదించగా అక్కడి వైద్యులు బృందం ఎలాంటి ఇబ్బంది లేకుండా విజయవంతంగా సర్జరీ చేశారని తెలిపారు. తనకు పునర్జన్మను ప్రసాదించిన డాక్టర్ల బృందానికి ధన్యవాదములు తెలియజేశారు.

# తల్లికి వందనం పేద విద్యార్థుల చదువుకు భరోసా

– ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా వెల్లడి – పాఠశాలలో జరిగిన తల్లిదండ్రుల సమావేశానికి హాజరు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా పేదబిడ్డల చదువుల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన తల్లికి వందనం పథకం ఎంతో ఉపయోగకరంగా ఉందని గురువారం జరిగిన పేరెంట్స్ మీటింగులో ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో రాష్ట్రవ్యాప్తంగా నేడు నిర్వహించిన పేరెంట్స్ మీటింగ్ ప్రతి పాఠశాలల్లోనూ ప్రతిష్టాత్మకంగా చేపట్టారు. మద నపల్లి పట్టణం స్థానిక ఉర్దూ హైస్కూల్,జడ్పీ హైస్కూల్,వివేకానంద మున్సిపల్ హైస్కూల్,ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల,బాపూజీ మున్సిపల్ హైస్కూల్స్ నందు నిర్వ హించిన పేరెంట్స్ మీటింగులకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను శాలువాలతో సత్కరించి మెమెంటోలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అమ్మఒడి పథకం ద్వారా ఇంట్లో నలుగురు బిడ్డలు ఉన్న ఒక్కరికి మాత్రమే చదువుకునేందుకు డబ్బులు అందించి వివక్ష చూపారని,మిగిలిన బిడ్డలను చదువుకు దూరం చేసి బిడ్డల భవిష్యత్తును నాశనం చేశారని విమర్శించారు.నేడు తల్లికి వందనం పథకం ద్వారా చదువుకునే బిడ్డలు ఎందరున్నా వారి తల్లుల అకౌంట్లో డబ్బులు జమ చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదే నని గుర్తుచేశారు.రాష్ట్రంలో తల్లులు తమ అకౌంట్లో బిడ్డలు చదువుకునేందుకు డబ్బులు పడడంతో ఆనందంతో నేడు నిర్వహిస్తున్న సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమానికి ఘనస్వాగతం పలుకుతున్నారని తెలిపారు.జూనియర్ కళాశాల పిల్లలకు మధ్యాహ్న భోజనం పథకం అమలు చేసి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యార్థుల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని చాటారన్నారు.నాణ్యమైన యూనిఫాంతోపాటు పుస్తకాలు ఉచితంగా అందించి పేద బిడ్డల చదువుకో ప్రోత్సాహకాలు అందిస్తున్నారని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి,జడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్ రమణారెడ్డి,పాఠశాలల ఉపాధ్యాయులు, తెలుగుదేశం నాయకులు నీలకంఠ,గంగారపు రామ్మూర్తి నాయుడు,మోడెం సిద్ధప్ప, బొమ్మిశెట్టి పురుషోత్తం,యర్రబెల్లి వెంకట రమ ణారెడ్డి, రాటకొండ శ్రీనివాసులు నాయుడు,రామిశెట్టి కృష్ణ (కమలామర్రి),బెల్లె రెడ్డి ప్రసాద్,బీదం గురునాథ్ యాదవ్,బాలమాలి శేఖర్,రామిశెట్టి రెడ్డికేశవ,రెడ్డి రాయల్,నవీన్ చౌదరి,జాఫరున్ని షా,క్రిస్టియన్ మైనార్టీ సెల్ నాయకులు జాన్ బాబు,జీవి నాయుడు,జెసిబి వేణు,ఈశ్వర్ నాయుడు,ఆర్ఆర్ వీధి బాబా,టైగర్ సురేందర్ రెడ్డి,ఆదిల్ మమ్మదీ,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకుందాం

తల్లిదండ్రుల భాగస్వామ్యంతోనే విద్యా ప్రగతి సాధ్యం – జిల్లా పంచాయతీ అధికారి రాధమ్మ



**సంబేపల్లి మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభ్యాసాన్ని అభ్యసించి శాస్త్రవేత్తగా మాజీ రాష్ట్రపతిగా సేవలందించిన అబ్దుల్ కలాం లాంటి వారిని ఆదర్శంగా తీసుకొని విద్యను అభ్యసించాలని జిల్లా పంచాయతీ అధికారి రాధమ్మ తెలిపారు. గురువారం గురువారం దేవపట్ల గురుకుల పాఠశాల సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్స్ సమావేశము 2.0 ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్, పెద్ద జంగంపల్లి ప్రాథమిక ప్రాథమిక ఉన్నత పాఠశాలల ప్రధానో పాధ్యాయులు సుధాకర్, వెంకటరమణ, సంబేపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య ,హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ గురుకుల పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ మధుమతి మండలంలోని అన్ని ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలోమెగాపేరెంట్స్‌టీచర్స్2.0 సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలల్లో తల్లిదండ్రుల భాగస్వామ్యం ఉన్నప్పుడే విద్య ప్రగతి సాధ్యమవుతుందని తెలిపారు. తల్లిదండ్రులు పాఠశాల వైపు అడుగులు వేసినప్పుడు ఉపాధ్యా యులకుపేరెంట్స్‌కు మధ్య బంధం ఏర్పడుతుందని అన్నారు. తమ పిల్లల విద్యాభ్యాసం ప్రవర్తనల గురించి ఉపాధ్యాయులతో చర్చించి విద్యార్థులకు సరైన మార్గ నిర్దేశం చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు త్రిబుల్ ఐటీ ఐఐటీలలో సీట్లు సాధించినప్పుడే పాఠశాలకు తల్లిదండ్రులకు గర్వంగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంచల రామచంద్ర ఎంఈఓ2 శ్రీనివాసులు, పేరెంట్ కమిటీ చైర్ పర్సన్ పవన్ కుమార్ రాజు, రెడ్డి రాణి, మురళి జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, ఏఎస్ఐ బాదుల్లా, ఇవ్వగలం మండిపల్లి సిద్ధారెడ్డి, కిరణ్ రెడ్డి ,రెడ్డయ్య విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు



# మెగా పేరంట్ – టీచర్ మీటింగ్‌లో పాల్గొన్నయల్లటూరు శ్రీనివాస రాజు



**రాజంపేట ,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఉన్న 44 వేల పాఠశాలల్లో విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన మెగా పేరెంట్ – టీచర్ మీటింగ్ కార్యక్రమం ఉమ్మడి కడప జిల్లా , రాజంపేట నియోజకవర్గం రాజంపేట పట్టణం, జడ్పీ గర్ల్స్ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయురాలు మరియు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు పాల్గొన్నారు,ఈ సమావేశానికి భారీ సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులుఎన్డీఏ కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు మాట్లాడుతూ,తల్లితండ్రులు – ఉపాధ్యాయులు , పాఠశాల యాజమాన్య కమిటీలు, ప్రజా ప్రతినిధులు,అధికారులు, పూర్వ విద్యార్థులు, దాతలు,






స్థానికులు వీరందరి తోడ్పాటుతోనే విద్యా వికాసం సాధ్యమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం గురు పౌర్ణమి రోజు జరిగిన సందర్భంగా సీనియర్ ఉపాధ్యాయులను గౌరవ ప్రదంగా యల్లటూరు శ్రీనివాస రాజు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం విద్యార్థిని, విద్యార్థులతో కలిసిడొక్కాసీతమ్మమధ్యాహ్న భోజనాన్ని పంచుకుంటూవారితో భోజనం చేసి, పాఠశాల ఆవరణంలో మెక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బూత్ కమిటీల బలోపేతమే లక్ష్యంగా కమిటీలు

8,9వ వార్డులలో బూత్ కమిటీలు ఏర్పాటు



**రాజంపేట, మేజర్‌న్యూస్:** బూత్ కమిటీల బలోపేతమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ సంస్థాగత కమిటీలు ఏర్పాటు అవుతున్నాయని రాజంపేట పట్టణ సంస్థాగత ఎన్నికల అబ్జర్వర్ కొమ్మ శివ, పట్టణ అధ్యక్షుడు దగ్గుపాటి సుబ్రమణ్యం నాయుడు,క్లస్టర్ ఇంచార్జి కొల్లి రెడ్డయ్య నాయుడు తెలియజేశారు.గురువారం రాజంపేట పట్టణం లో 8వ,9వ వార్డు బూత్ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజంపేట పట్టణంలో బూత్ కమిటీల బలోపేతమే లక్ష్యంగా కష్టపడి పనిచేసే నాయకులనుఎంపికచేస్తున్నామని,భవిష్యత్తులో మెరుగైన ఫలితాలు సాధిం చేందుకు బూత్ కమిటీలే ప్రధాన భూమిక పోషిస్తాయని వారు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుధాకర్, సంజీవరావు, డాక్టర్ నవీన్, అబూబకర్, రాజేష్, పీరూ,మురళి ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# జయచంద్ర రెడ్డికి బ్రహ్మరథం పట్టిన టీడీపీ శ్రేణులు



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలో సుపరిపాలనకు తొలి అడుగు ఇంటింటికి టిడిపి కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని బ్రహ్మరథం పడుతున్నారని తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి కొనియాడారు. గురువారం తంబళ్లపల్లె పంచాయతీ చేలూరివాండ్లపల్లెలో ఆయన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహిళలకు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల పై అవగాహనతో పాటు సమస్యల ను గుర్తించి పరిష్కారానికి హామీ ఇచ్చారు.ఆయనకు మహిళలు అడుగడుగునా పూల మాలలు ,కర్పూర హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, పురుషోత్తం, తులసీదర్ నాయుడు, గ్రామ కమిటీ అధ్యక్షుడు మహేష్, క్లస్టర్ ఇన్చార్జిలు బేరి శ్రీనివాసులు, బిఎంఆర్, నరసింహులు డేరంగుల చంద్ర, భాస్కర్ నాయుడు, తరుగు శివారెడ్డి, గంగుల్ రెడ్డి, ఆనంద్, లోకేష్ రెడ్డి, వీరాంజనేయులు, సోమశేఖర్, రామలక్ష్మమ్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతిభకపరిచిన టెన్త్ విద్యార్థులకు జేసీఆర్ నగదు బహుమతి

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** 2025లో టెన్త్ పరీక్షల్లో 500 పైగా మార్కులు సాధించిన ఐదు మంది విద్యార్థులకు తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి పదివేల చొప్పున హర్షద్వానాల మధ్య నజరానా ప్రకటించి వారి పై చదువుల కు పూర్తిగా సహకరిస్తానని హామీ ఇచ్చారు.గురువారం జడ్పీ హైస్కూల్లో జరిగిన మెగా పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి సౌకర్యాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు కొనియాడారు. రాబోయే విద్యా సంవత్సరంలో 500 మార్కులకు పైగా సాధించే టెన్త్ విద్యార్థులకు 20వేలు బహుమతిగా ఇస్తానని చెప్పడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, నాయకులు జయచంద్ర రెడ్డికిజయజయద్వానాలపలికారు.స్కూల్‌కమిటీచైర్మన్ శివకుమార్ పాఠశాలకు డైనింగ్ హాల్, డిగ్రీ కాలేజీ, తాగునీటి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరగాజయచంద్రారెడ్డిస్పందించి మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ అమర్నాథ్ రెడ్డి, ఎంపీడీవో థామస్ రాజా, ఎంఈఓ త్యాగరాజు, హెడ్మాస్టర్ శ్రీనివాసులు, ఎఎస్ఐ నరసింహులు, టిడిపి అధ్యక్షుడురెడ్డప్పరెడ్డి,పురుషోత్తం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఉచిత న్యూరో మెడికల్ క్యాంప్ వినియోగించుకోండి

**రాయచోటి రూరల్, మేజర్‌న్యూస్ :** తిరుపతిలో న్యూరాలజీ మరియు స్పైన్ కేర్‌కు అంకితమైన ప్రముఖ ఆరోగ్య సంస్థ అయిన వినూత్న ప్రసాద్ అడ్వాన్స్‌డ్ న్యూరో స్పైన్ సెంటర్ తమ 1వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటోంది. ఈ సందర్భంగా జూలై 11, శుక్రవారం ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు ఉచిత న్యూరో మెడికల్ క్యాంప్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఈ అవకాశాన్ని రాయచోటి ప్రాంత వినియోగించుకోవాల న్నారు. ఈ క్యాంప్‌లో ఈ సేవలు లభిస్తాయి: ఉచిత న్యూరాలజీ కన్సల్టేషన్ మరియు మందులుఈ ఈ జి, ఎన్‌సిఎస్, ఈఎన్‌ఎంజి, బ్లడ్ టెస్టులు వంటి అన్ని న్యూరో మరియు రక్త పరీక్షలపై 50% రాయితీలు ఉంటా యన్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ న్యూరాలజిస్ట్ డా. కె. వినూత్నప్రసాద్‌రెడ్డినాయకత్వం వహిస్తు న్నారు. ఆమె ఎం బి బి ఎస్, ఎండీ (జెనరల్ మెడిసిన్), డిఎన్‌బీ,డి ఎం న్యూరాలజీ (గోల్డ్ మెడలిస్ట్),ఎం ఆర్ సి పి న్యూరాలజీ అర్హతలను కలిగి ఉన్నారు. ఈ క్యాంప్ ద్వారా ప్రజలకు నరాల సంబంధిత వ్యాధులపై అవగాహన కలిగించటం, త్వరిత పరీక్షలు మరియు చికిత్సకు అవకాశం కల్పించటం లక్ష్యంగా పెట్టుకుంది. మైగ్రైన్, నాడుల తిమ్మిరి, పక్షవాతం, నరాల దుర్బలత వంటి సమస్యలకు ఇది ఉపయోగకరంగా ఉంటు ంది. క్యాంప్ ఈ చిరునామాలో జరుగుతుంది: వైకుంఠపురం ఆర్చ్ రోడ్, ఎమ్.ఆర్. పల్లీ పోలీస్ స్టేషన్ ఎదురుగా, తిరుపతి. తిరుపతి మరియు పరిసర ప్రాం తాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగిం చుకోవాలని సెంటర్ అధికారులు సూచిస్తున్నారు.

# ఘనంగా పెనసర్స్ పితామహుడు

నకారా కాంస్య విగ్రహావిష్కరణ – హాజరైన డాక్టర్ మునిగోపాల కృష్ణ,ధనలక్ష్మి



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం అనంత పురం జిల్లా అధ్యక్షులు మరియు రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ రాష్ట్ర సెక్రటరీ జనరల్ పెద్దన్న గౌడు ఆధ్వర్యంలో జిల్లా జనరల్ సెక్రటరీ జయరామయ్యలు స్వర్గీయ ధరమ్ స్వరూప్ నకారా పెనసర్స్ పితామహులు కాంస్య విగ్రహాన్ని పెన్షనర్స్ భవనం ప్రాంగణముతో రాష్ట్ర అధ్యక్షులు వేంకటేశ్వర్లు,స్టేట్ సెక్రటరీ జనరల్ ప్రభుదాస్,ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ అధ్యక్షులు పాలంకి సుబ్బరాయన్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొదటిసారిగా నకారా కాంస్య విగ్రహన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అన్నమయ్య జిల్లా పెన్షనర్స్ నాయకులు,సీనియర్ సిటిజన్స్ నాయకులు డాక్టర్ ఎన్.మునిగోపాల కృష్ణ,శ్రీనివాసులు,విశ్రాంత అన్నమయ్య జిల్లా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ధనలక్ష్మిలు అనంతపురం జిల్లాలో జరిగిన నకారా విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరయ్యారు. పెద్దన్న గౌడు,వెంకటేశ్వర్లు,ప్రభుదాస్,పాలంకి సుబ్బరాయన్ తదితరులు ముట్లాడుతూ పెన్షనర్స్ సమస్యలు,డిఏ,డిఏ అరియర్స్,క్వాంటామ్ అఫ్ పెన్షన్,రివైస్ పే స్కేల్స్,బకాయి పాడిన డిఏ,డిఆర్ ల గురించి ప్రభుత్వం తో మాట్లాడామని వెల్లడించారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం జరిగిందని చెప్పారు. 1, 2 తేదీలలో జీతము,పెన్షన్ అందుతున్నదని చెప్పారు. అనంతరం అన్నమయ్య జిల్లా నాయకులు ముని గోపాలకృష్ణ,శ్రీనివాసులును దుశ్యాలువ,జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారని తెలిపారు. అనంతపురంలో వెంకటరమణ, నాగేంద్రరెడ్డి,నా రాయణ స్వామి పాల్గొన్నారు.

# అటవీ ప్రాంతంలో 22 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

– 4గురు స్మగ్లర్లు అరెస్టు

– 3 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్న టాస్క్ ఫోర్స్

**వీరబల్లి, మేజర్ న్యూస్** : అన్నమయ్య జిల్లా సానిపాయరేంజ్‌అటవీప్రాంతంలో నలుగురు ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్ట్ చేయడంతో పాటు,వారినుంచి22ఎర్రచందనం దుంగలు, మూడు మోటారు సైకిళ్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణలో భాగంగా, టాస్క్ ఫోర్సు ఎస్పీ, పీ.శ్రీనివాస్ అధ్వర్యంలో డి.ఎస్.పి జి. బాలిరెడ్డి మార్గనిర్దేశకత్వంలో ఆర్ఎస్ఐ ఎం. మురళీధరరెడ్డి టీమ్ బుధవారం రాత్రి నుంచి సానిపాయ పరిధిలోని వీరబల్లి మీదుగా గడికోట వైపు కూంబింగ్ చేపట్టారు. గురువారం తెల్లవారుజామున నాయనూరు ప్రాంతం చేరుకోగా అక్కడ మూడు మోటారు సైకిళ్లు కనిపించాయి. సమీపంలో కొందరు వ్యక్తులు గుమికూడి కనిపించారు. వారిని చుట్టు ముట్టే క్రమంలో వారు పారిపోదానికి ప్రయత్నించారు. అయితే టాస్క్ ఫోర్స్ పోలీసులు వారిని వెంబడించి నలుగురిని పట్టుకున్నారు. అక్కడ పరిశీలించగా 22 ఎర్రచందనం దుంగలు కనిపించాయి. పట్టు బడిన వారిని అన్నమయ్య జిల్లా వాసులుగా గుర్తించారు. వారిని దుంగలతో సహా తిరుపతిలోని టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించగా, డీఎస్పీ శ్రీనివాస రెడ్డి విచారించారు. సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు ఆత్మీయ సమావేశం



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు స్థానిక గర్ల్స్ హైస్కూల్లో ముఖ్యంగా జిల్లా పరిషత్ జిల్లా బాలికల పాఠశాలలో మెగా పిటిఎం అనగా ఆత్మీయ సమావేశము పాఠశాలకు సాక్షిగా నియమించబడిన కలుదా ఆరోగ్య సహాయకురాలు ఆధ్వర్యంలో సమావేశమును నిర్వహించడం జరిగినది. ఈకార్యక్రమం లో విద్యార్థులతల్లిదండ్రులు ఉపాధ్యా యులు హాజరయ్యారు . ఈ సమా వేశంలో విద్యార్థుల పురోగమివృద్ధి తల్లికి వందనము విద్యా ర్థులకు అందుకు గల కారణాలు తల్లికి వందనము ఇంకను ఎవరికైనా పెండింగ్ ఉంటే వారి విషయాలను ప్రభుత్వం చేపట్టిన మధ్యాహ్న భోజనము యొక్క పనితనం అనగా ఎలా నిర్వహి స్తున్నారు భోజనం ఎలా పెడుతున్నారు అనే విషయాలన్నీ కూడా చర్చించడం జరిగినది . అంతేకాకుండా రాధాకృష్ణ ,విద్యార్థిమిత్ర అనే పథకంలో భాగంగా విద్యార్థులకు అందజేసిన ఫ్రీ టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్ యూనిఫామ్ , బ్యాగులుమొదలగువిషయాలన్నింటినీ కూడా విద్యార్థులకు సకాలంలో అందజేయుటగురించిఇంకనుఎవరికైనాఅందకుంటే దానికి కారణాల ను కూడా తెలియజేయడము పెండింగ్ విద్యార్థులకు తక్షణము అన్ని వసతులు ఏర్పాటు చేయాలని మరియు గ్రామాల నుండి పాఠశాలకు వస్తున్నటువంటి విద్యార్థులకు రవాణా సౌకర్యం కింద ప్రభుత్వం నెలకు 600 రూపాయలు మంజూరు చేసిన విషయమును కూడా తెలియజేస్తూకాబట్టివిద్యార్థులుఅందరూకూడాఈ విద్యా అవకాశాలను అందరూ ఉపయోగించుకుని భవిష్యత్తుకు మంచి బాటలు వేసుకోవాలని హెడ్మాస్టర్ రామయ్య మరియు సాక్షి కలుగా పాఠశాల చైర్మన్ లావణ్య విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు రామకృష్ణ, సుధాకర్, కృష్ణయ్య , రాణి సంయుక్త , హేమలత, రమణ, మొదలగువారు పాల్గొనడం జరిగినది.




# సర్టిఫికెట్లు ఇవ్వకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం

– కళాశాల పూర్వపు నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి – శ్రీకృష్ణ చైతన్య ఫార్మసీ కళాశాల డైరెక్టర్ బి.కృష్ణారెడ్డి విజ్ఞప్తి – తాలూకా పోలీస్ స్టేషనులో కేసు నమోదైనట్లు వెల్లడి



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్** : నిమ్మనపల్లి రోడ్డులో గల శ్రీ కృష్ణ చైతన్య కళాశాలల విద్యార్థుల సర్టిఫికెట్లు, భూమి రికార్డులు మరియు ఇతర కళాశాల పత్రాలన గుర్తుచప్పుడు కాకుండా మాయం చేసిన మాజీ మేనేజ్ మెంట్ సభ్యులు బి.రామ్మోహన్ రెడ్డి,బి.గోపాల్ రెడ్డి,బి.మల్లికార్జున రెడ్డి వారి అనుచరుడు లోకనాగేశ్వర్ రెడ్డిలపై చర్యలు తీసుకోవాలని అభ్యర్థిస్తూ మదనపల్లి తాలుకా పోలీస్ స్టేషన్ సిఐకి మే నెల 25, 2025వ తేదిన పిర్యాదు చేయడం జరిగిందని వాగ్దేవి ఎడ్యుకేషనల్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్,శ్రీకృష్ణ చైతన్య కాలేజస్ డైరెక్టర్ కృష్ణారెడ్డి తెలిపారు. 2004 నుండి మదనపల్లె మండలం బసినికొండలోని,గంగన్నగారిపల్లి గ్రామంలో శ్రీ కృష్ణ చైతన్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీ,ఫిజియోథెరపీ,నర్సింగ్ స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాలల కొనసాగుతున్నాయని పేర్కొ న్నారు. అయితేమే నెల 8 తేదీన సాయంత్రం కళాశాలలో విశ్వవిద్యాలయ పరీక్షల నిర్వహణలో తాము బిజీగా ఉన్న సమయంలో బి.గోపాల్ రెడ్డి,బి.రామ్మోహన్ రెడ్డి, బి.మల్లికార్జునరెడ్డి వారి అనుచరుడు లోకనాగేశ్వర్ రెడ్డిలు కలిసి తమ కళాశాల ప్రాంగణంలోకి అక్రమంగా చొరబడి విద్యార్థులఎస్.ఎస్. సి, ఇంటర్మీడియట్, టీసీలు,బి.ఫార్మసీ విద్యార్థులతో సహా బి.ఫార్మసీ,ఎం.ఫార్మసీ,బిఎస్సీ నర్సింగ్ విద్యార్థుల అసలు సర్టిఫికెట్లన్నింటినీ (ఎం.ఫార్మసీ విద్యార్థులు) వాగ్దేవి ఎడ్యుకేషనల్ సొసైటీ భూమి రికార్డులు ఇతర సంబంధిత పత్రాలను కార్యాలయ గది నుండి తీసుకెళ్లారన్నారు. కావున వారిపై చర్యలు తీసుకొని,విద్యార్థులకు తిరిగి ఇవ్వడానికి,కళాశాలలో ఉంచడానికి వారి నుండి సర్టిఫికెట్లను తిరిగి ఇప్పించాలని కోరడం జరిగిందని తెలిపారు. అయితే విశ్వవిద్యాలయ పరీక్షలు,ఇతర విద్యా సంస్థ పనులను నిర్వహణలో ఫిర్యాదు ఇవ్వడానికి ఆలస్యం జరిగిందన్నారు. కావున దీనిపై సమగ్ర విచారణ నిర్వహించి విద్యార్థులు,కళాశాల ప్రయోజనాలను కాపాడాలని కోరినట్లు తెలిపారు. తమ పిర్యాదును స్వీకరించి మే 23న కేసు నమోదు చేశారని వివరించారు. 2015 నాటికీ కళాశాలలో వారు 9.20 కోట్ల రూపాయలను గోల్ మాల్ చేశారని వారు సమావేశాలను హాజరు కాకపోవడంలో సభ్యత్వం కోల్పోయారని తెలిపారు. అనంతరం 2016 నుండి 2019 వరకు కళాశాలను సవ్యంగా నడిపామని వివరించారు. అనంతం రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తమ లిస్టును బ్లాక్ చేసి,వారి లిస్ట్ ను రాజకీయ పలుకు బడితో ప్రస్తుత మేనేజ్మెంట్ గా మార్పించుకుని గడిచిన ఐదేళ్లు చాలా ఇబ్బందులకు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పుడు కేసులు నమోదు చేశారని అయితే ప్రభుత్వం మారడంతో తమ వద్ద వున్నా పూర్తిఆధారాలను ప్రభుత్వానికి చూపిం చడంతో బ్లాక్ చేసిన తమ లిస్టును అన్ బ్లాక్ చేయడం జరిగిందని చెప్పారు. ఈ విషయాలన్నింటిని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వారికి వివరించా మని,దీంతో సియం ఆఫీస్ నుండి పోలీస్ భద్రతను ఇవ్వాలని ఆదేశాలతో మే 8వ తేదికళాశాలలో ప్రవేశించి నడుపు కోవడం జరుగుతోందని చెప్పారు. అయితే ఈ నెల 9వ తేది తిరిగి వారు కళాశాలలో జోరబడి ఇన్స్పెక్షన్ కోసం సిద్ధంగా ఉంచిన మిగిలిన ఫైళ్లను తస్కరిం చుకెళ్లారని ఆరోపించారు. దీనికి సంబంధించి పూర్తి ఆధారాలతో పోలీసులకు సమాచారం అందించామని వివరించారు. ఈ సంఘటనతో ఆందోళన చెందిన విద్యార్థులు ఒత్తిడి తీసుకురావడంతో మదనపల్లి సబ్ కలెక్టరును కలిసి వినతి పత్రం అందించి జరిగిన సంఘటనలు వారి దృష్టికి తీసుకు వెళ్లామన్నారు. దీనిపై స్పందించిన సబ్ కలెక్టర్ డిఎస్పీకి ఫిర్యాదులో పేర్కొన్న వారిఇండ్లలో సోదాలు నిర్వహించి విద్యార్థుల సర్టిఫికెట్లను స్వాధీనం చేసుకోవాలని తెలపడం జరిగిందని తెలి పారు. కళాశాలపై వారికి ఎలాంటి ఆధారాలు,హక్కు లేకున్నా తరచూ కళాశాలకు వచ్చి సమస్యలు సృష్టిస్తూ ఉండడంపైన తమకు ప్రాణహాని ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. ఎందరోవిద్యార్థుల భవిష్యత్తు సంబంధించిన అంశం కనుక ఈ విషయంలో సబ్ కలెక్టర్ మరియు డి.ఎస్.పిప్రత్యేకచొరవతీసుకొనిన్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వాగ్దేవి ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి,కరస్పాండెంట్‌బి.శశివర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

# కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు : ఎమ్మెల్యే నల్లరి కిషోర్ కుమార్ రెడ్డి




**కలికిరి మేజర్‌న్యూస్:** కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేయడం ఎంతో సంతోషాన్నిస్తుందని నియోజకవర్గ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. స్థానిక బాలికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు జయమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా పిటిఎం 2.0 కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 35 వేల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించి ప్రభుత్వ పాఠశాల అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్నారని, అందులో భాగంగా 9 వేల కోట్ల రూపాయలు తల్లికి వందనం పథకం కింద విద్యార్థిని విద్యార్థులకు తమ ఖాతాల్లో జమ చేశారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల లో చదవాలంటే చిన్న చూపు వద్దు అని తల్లిదండ్రులకు సూచించారు. ప్రతి ఒక్కరికి మన ఊరు, మన పాఠశాల అనే భావన రావాలనే ఉద్దేశంతో విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్, షూస్, మధ్యాహ్నం భోజనం సౌకర్యాలు, మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తున్నదని తెలిపారు. మరో రెండు సంవత్సరాలలో ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు సంఖ్య పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఇద్దరు, ముగ్గురు పిల్లలు ఉన్నా కూడా తల్లికి వందనం వర్తిస్తుందని, విద్యార్థుల సమస్యలు, వారి ప్రగతి గురించి తల్లిదండ్రులతో సమీక్ష చేయడానికి, విద్యార్థులు, తల్లిదండ్రుల సమస్యలు పరిష్కరించడానికి ఈ మెగా టీచర్స్ పేరెంట్స్ మీటింగ్ నిర్వహిస్తున్నారని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం ఆగకుండా ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని అన్నారు. అనంతరం తల్లి పేరిట చెట్టు కార్యక్రమం ద్వారా విద్యార్థినిలకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ, డి వై యు లోకేశ్వర్ రెడ్డి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ జ్యోతి, మండల టిడిపి అధ్యక్షులు నిజాముద్దీన్, సహకార బ్యాంక్ చైర్మన్ చంద్ర కుమార్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు లక్ష్మీకర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలతి, వైస్ చైర్మన్ సనావుల్లా, మాజీ ఎంపీపీ నాగభూషణం రెడ్డి, టిడిపి ఉపాధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి,యోగేష్ రెడ్డి, ఎంపీడీవో భానుమూర్తి రావు, ఎంఈఓ కరీముల్లా, ఈవో అశోక్, డిటి సయ్యద్, తల్లిదండ్రులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టెన్త్ ప్రతిభావంతులకు నగదు బహుమతి



**ములకలచెరువు, మేజర్ న్యూస్** : ములకలచెరువు మండలంలోని సోంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2025లో టెన్త్ పరీక్షల్లో 500 పైగా మార్కులు సాధించిన ఏడు మంది విద్యార్థులకు గురువారం సోంపల్లి మాజీ సర్పంచ్ ఎర్రగుడి సురేష్ వారి అమ్మగారు అయినా ఎర్రగుడి లక్ష్మీదేవి జ్ఞాపకార్థం నగరు బహుమతి అందజేశారు. నజరానా ప్రకటించి వారి పై చదువుల కు పూర్తిగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం జడ్పీ హైస్కూల్లో జరిగిన మెగా పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి సౌకర్యాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వర్ణలత ఉపాధ్యాయులు ఆనంద్, మల్లిక, సోల్ రాజు, వెంకటశేషారెడ్డి, వెంకటరమణ నాయక్, శంకరమ్మ, షాహిన, ఉమాదేవి, టిడిపి నాయకులు కేవి రమణ,రాము, అమానుల్లా, శంకర, షఫీ, రఫీ, సిద్దయ్య, మునుస్వామి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రామాపురంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు..



**రామాపురం మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీ కేవలానంద ఆశ్రమంలోను శ్రీ సద్గురు సాయి నగర్ లో గురువారం గురు పౌర్ణమి సందర్భంగా గురు పూజోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ కేవలానంద లక్ష్మణార్య స్వామీజీ వారికి పంచామృత అభిషేకములు, గురు పూజలు పీఠాధిపతి స్వామి చిన్మాయానంద స్వామీజీ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. అన్నప్రసాద వితరణ గావించారు. పీఠాధిపతి స్వామి చిన్మయానంద దంపతులకు భక్తులు గురుపాద సేవ నిర్వహించారు. ఈ సంద ర్భంగా నూతన వస్త్ర బహూకరణ గావించారు. అఖండ సద్గురు భజనలు వివిధ ప్రాంతాల భక్తులు నిర్వహించారు. రాయచోటి రాజా డ్రైవింగ్ పాఠశాల కరస్పాండెంట్ నాగరాజ దంపతులు, అబ్బవరం శంకరయ్య,శ్రీనివాసులు, చిన్నరెడ్డి,మాజీ సర్పంచ్ పద్మావతమ్మ ,పెద్దమండెం మండలం నుండి దండువారిపల్లి సుబ్బారెడ్డి, యెర్రగుట్టపల్లి రెడ్డెప్ప, దామోదర్ నాయుడు, భువనేశ్వర్ రాజు,రెడ్డి నాగ లక్ష్మణ చరణ్, పాలన్నగారిపల్లి సుబ్బయ్య స్వామి,లక్ష్మీనారాయణ స్వామి, కదిరప్ప నాయుడు, రఘునాథ నాయుడుతదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



**సిద్దవటం మేజర్ న్యూస్ :** గురు పౌర్ణమి పండుగ పురస్కరించుకొని భక్తులు అధికసంఖ్యలోపాల్గొనితీర్థప్రసాదాలు స్వీకరించారు మండలంలోని, ఉప్పరపల్లి గ్రామపంచాయతీసాయినగర్‌లో వెలసిన సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం స్వామివారికి ప్రత్యేక అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు అనంతరం ఉదయం11 గంటలకు స్వామివారిని పల్లకిలో ఊరేగింపు చేశారు మధ్యాహ్నం భోజన కార్యక్రమాలు ఏర్పాటు చేశామని ఆలయ అర్చకులు శ్రీనివాసులు తెలిపారు

# మామిడి రైతుల పరామర్శ పేరిట మాజీ సీఎం జగన్ నాటకాలు

- గత ఐదేళ్ల వైకాపా పాలనలో మామిడి రైతులకు ఒరిగింది శూన్యం - తోతాపురికి రూ.4 ప్రోత్సాహకం అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే - టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** గత ఐదేళ్ల వైకాపా పాలనలో మామిడి రైతులకు ఒరిగింది శూన్యమని, మామిడి రైతులకు పరామర్శ పేరిట మాజీ సీఎం జగన్ కొత్త నాటకానికి తెరతీశారని టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ ఆరోపించారు.గురువారం నిమ్మనపల్లి సర్కిల్ నందు గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బుధవారం చిత్తూరు జిల్లా బంగారుపాళ్యంలో మామిడి రైతులను పరామర్శించడానికి మాజీ సీఎం జగన్ విచ్చేశారని,అది పరామర్శలాగా కాకుండా దండయాత్రలాగా ఉందని ఎద్దేవా చేశారు.ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నేతగా మాజీ సీఎంకు పోలీసులు కొన్ని పర్యటనలకు అనుమతిలిస్తుంటే వాటిని దుర్వినియోగం చేస్తూ బలప్రదర్శనలు చేస్తున్నారని విమర్శించారు.ప్రతిపక్ష నేతగా ప్రజా సమస్యలపై పర్యటించే హక్కు ఉందని,అయితే వారి పార్టీ కార్యకర్తలతో కలిసి శాంతి భద్రతలకు భంగం కలిగిస్తున్నారన్నారు.వాస్తవానికి గతంలో వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,తెలుగుదేశం పార్టీ శ్రేణులను కనీసం రోడ్లపైకి రానివ్వలేదని గుర్తుచేశారు.ఎక్కడపడితే అక్కడ నిర్బంధించి,తప్పుడు కేసులు బనాయించారని గుర్తు చేశారు.అయితే తాము అలా వ్యవహరించడం లేదని ప్రతిపక్ష నేతగా ప్రజా సమస్యలపై పర్యటించేందుకు అనుమతులు ఇస్తున్నామని,ఆ స్వేచ్ఛను వారు హరిస్తున్నారన్నారు.బంగాళపాళ్యం రైతులను పరామర్శించడానికి వచ్చిన జగన్ అసలు సమస్యను పక్కనపెట్టి పార్టీ శ్రేణులతో బలప్రదర్శన చేయడం ఎంతవరకు సమంజసమన్నారు.వాస్తవానికి దేశవ్యాప్తంగా మామిడి ధరలు పతనమయ్యాయని,మన రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పోతాపురి రకానికి రూ.4 ప్రోత్సాహకాన్ని మామిడి రైతులకు అండగా నిలుస్తోందన్నారు.అయినా మామిడి సీజన్ దాదాపు 80% పూర్తయిన అనంతరం ఆయన పరామర్శ పేరిట పర్యటించడం విడ్డూరంగా ఉందన్నారు.వీటిపైన మాజీ ముఖ్యమంత్రి ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు.ఒక రైతు రెండు ట్రాక్టర్ల మామిడికాయలను మార్కెట్ యార్డుకు తీసుకొస్తే,వైసిపి కార్యకర్తలు వాటిని కింద పడేసి తొక్కించారన్నారు.ఎక్కడైనా రైతులు టమోటా,మామిడికి గిట్టుబాటు ధర లేకపోతే రోడ్ల పక్కన పడవేస్తారని, మామిడి కాయలను ఇలా కిందపడేసి తొక్కించిన చరిత్ర వైసీపీకి దక్కిందన్నారు.అంతేకాకుండాఆంధ్రజ్యోతి పాత్రికేయుడిపై దాడి చేయడం అమానుషమన్నారు.వైసీపీ మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి ప్రోద్బలంతోనే ఈ దాడి జరిగిందని,వెంటనే ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఒక వైసీపీ కార్యకర్త కింద పడిపోతే జిల్లా ఎస్పీపై దురుసుగా మాట్లాడడం మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి అసలు రూపానికి నిదర్శనమన్నారు. ఎన్నికల్లో చిత్తుగా ఓడినా ఆ పార్టీ నాయకులు తీరు మారలేదని,ఆ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి మహిళా ఎమ్మెల్యేపై అసభ్యకరంగా మాట్లాడడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శన మన్నారు.వైకాపా దౌర్జన్యాలు,అరాచకాలుకూటమిపాలనలో సాగవని,వాటిని పూర్తిగా అణచివేసేం దుకు చర్యలు చేపడుతోదన్నారు. వైసిపి నాయకులు వ్యవహార శైలిని రాష్ట్ర ప్రజలంతా గమనిస్తున్నారని, త్వరలోనే ఆ పార్టీ కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా మాజీ ముఖ్యమంత్రి జగన్,వైసిపినాయకులు,కార్యకర్తలు ఇటువంటి విధానాలకు స్వస్తి చెప్పి,రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో గ్రామకమిటీ అధ్యక్షులు మల్లికార్జున, గండికోట గణేష్ బాబు,మనోహర్ రెడ్డి,గాదె భాస్కర్, విద్యాసాగర్,హరి,భద్ర తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
11 జూలై 2025

# పోలీసు వ్యవస్థ,పోలీసులను అందరూ గౌరవించాలి

– కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజశేఖర్ నాయక్



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పోలీసులు,పోలీస్ వ్యవస్థను అందరూ గౌరవించాల్సిందేనని మదనపల్లె పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజశేఖర్ నాయక్ పేర్కొన్నారు.బుధవారం మాజీ ముఖ్యమంత్రి,వైసిపి అధినేత వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి మామిడి రైతులను పరామర్శించడానికి బంగారుపాళ్యం పర్యటనకు విచ్చేశారు.తమ అధినేత రాకతో అక్కడికి వైసీపీ శ్రేణులు భారీగా చేరుకోవడంతో పోలీసులు అదుపు చేసేప్రయత్నం చేశారు.దీంతో కొందరు వైసిపి నాయకులు పోలీసులపై విమర్శలు చేస్తున్నారని,ఇది సమంజసం కాదన్నారు.వాస్తవానికి మాజీ ముఖ్యమంత్రి పర్యటనకు కొంతమందికి మాత్రమే అనుమతులు ఉన్నాయని చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోల్ వివరించారన్నారు. అయితే అక్కడికి వేలాదిగా వైసిపి కార్యకర్తలు రావడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడడమే కాకుండా,ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున వారిని వెనక్కి వెళ్లిపోవాలని సూచించామన్నారు.అయితే వారు పోలీసులు ఆదేశాలను బేఖాతరు చేయడంతో వైసిపి కార్యకర్తలను నియంత్రించేందుకు చర్యలు తీసుకున్నారన్నారు.నిరంతరంప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం శ్రమిస్తున్న పోలీసులపై అసభ్య పదజాలం వాడటం మంచిదికాదన్నారు.ఎక్కువమంది కార్యకర్తలు చేరుకున్న సమయంలో ఏదైనా జరగరానిది జరిగితేఅప్పుడుపోలీసులేబాధ్యత వహించాల్సి ఉంటుందని,వీటిని అర్థం చేసుకొని అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# నేడు తంబళ్లపల్లె నియోజకవర్గం వైసీపీ విస్తృతస్థాయి సమావేశం

– హాజరుకానున్న జిల్లా వైకాపా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథ్ రెడ్డి

– జయప్రదం చేయాలని పార్టీ నాయకులు పిలుపు



**బి.కొత్తకోట,మేజర్న్యూస్ :** వైఎస్ఆర్సిపి తంబళ్లపల్లె నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశంనేడుఅనగాశుక్రవారం పట్టణంలోని బత్తలాపురం రోడ్డు నందు గల పీఎన్ ఆర్ కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు వైసిపీ నియోజకవర్గం బూత్ కమిటీ అధ్యక్షుడు నేరెళ్ల రెడ్డి హరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగే బాబు షూరిటీ – మోసం గ్యారంటీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు ఆకేపాటి అమరనాథ్ రెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా పరిశీలకులు కడప మేయర్ సురేష్ బాబు హాజరవుతారన్నారు. కావున కార్యక్రమంలో జడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు,మండల కన్వీనర్లు ,జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఉపాధ్యాయులు,తల్లిదండ్రుల సూచనలు పాటిస్తే బంగారు భవిష్యత్తు

– టిడిపి రాజంపేట పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్



**కురబలకోట,మేజర్న్యూస్ :** ఉపాధ్యాయులు,తల్లిదండ్రుల సూచనలను విద్యార్థులు పాటిస్తే బంగారు భవిష్యత్తు ఖాయమని టిడిపి రాజంపేట పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ పేర్కొన్నారు.తంబళ్లపల్లి నియోజకవర్గం,కురబలకోట మండలం,ముదివేడు పంచాయతీ,కడప క్రాస్ వద్ద గల శ్రీస్వామి వివేకానంద ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఘనంగా జరిగింది.ఈ సమావేశానికి తెలుగుదేశం పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ తోపాటు ఎంపీడీవో గంగయ్య, ముదివేడు ఎస్.ఐ దిలీప్ కుమార్ ఆర్.డబ్ల్యూఎస్ ఏఈ హరి,ఎంపీపీ భూదేవి,వీఆర్ఓ ఫాతిమా తదితరులు హాజర య్యారు.ఈ సందర్భంగా సురేంద్ర యాదవ్ మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యావ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు.తల్లికి వందనం పథకంతో నిరుపేద విద్యార్థుల చదువుకు భరోసా కల్పించారన్నారు.విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను,సలహాలను చక్కగా అవగాహన చేసుకుని అద్భుత ఫలితాలు సాధించాలని, తద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ,పట్టుదలతో చదివిఉజ్వలభవిష్యత్తుకుబాటలువేసుకోవాలన్నారు.తమకు అందివచ్చినఅవకాశాలనుచక్కగాసద్వినియోగంచేసుకొని అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీస్వామి వివేకానంద ఇంగ్లీష్ మీడియంహైస్కూల్ప్రధానోపాధ్యాయుడు,ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులుస్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి నేత జన్మదిన వేడుకలు



**సిద్దవటం మేజర్న్యూస్ :** మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సయ్యద్ జవహర్ భాష జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి మండల కేంద్రమైన సిద్ధవటం లోని తన కార్యాలయంలో గురువారం సాయంత్రం తన అభిమానులు ఘనంగా కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు ఈ సందర్భంగా టిడిపి నేత మాజీ మార్కెట్ చైర్మన్ సయ్యద్ జవహర్ భాష మాట్లాడుతూ కార్యకర్తల అభిమానం ఎప్పటికీ మరువలేని విషయం అని తెలిపారు మండల టిడిపి అధ్యక్షులు మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మోహన్ రెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ దశరథ నాయుడు, మండల మాజీ కన్వీనర్ ముస్లిం మైనారిటీ అధ్యక్షులు డాక్టర్ వీరభద్రుడు మామిడి సుబ్బారెడ్డి మాజీ సర్పంచ్ నాగ ముని రెడ్డి, బీసీ ఐక్య వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి జి సిద్దయ్య,మాజీ సర్పంచ్ పార్లరమణ, విద్యా కమిటీ చైర్మన్ వెంకటయ్య వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు అభ్యసన సామాగ్రిని పంపిణీ చేయడం సంతోషదాయకం



**రామాపురం మేజర్ న్యూస్:** పేద విద్యార్థులకు లైన్స్ క్లబ్ రాయచోటి సభ్యులు అభ్యాసన సామాగ్రిని పంపిణీ చేయడం సంతోష్ దాయకమైన విషయమని మండల విద్యాశాఖ అధికారి రామకృష్ణుడు పేర్కొన్నారు మండలంలోని నల్లగుట్టపల్లి పంచాయతీ బి రాచపల్లి ప్రాథమిక పాఠశాల లో గురువారం తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యుడు అంజన రెడ్డి ఆర్థిక సహాయంతో 36మంది విద్యార్థులకు పలకలు నోట్ పుస్తకాలు పెన్నులుపెన్సిల్లుపంపిణీచేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని చాలా పాఠశాలలో ఉన్నారని లైన్స్ క్లబ్ రాయచోటి వారు సహృదయంతో అభ్యసన సామాగ్రిని అందిస్తే పేద విద్యార్థులను విద్యాపరంగాఆదుకున్నవారవుతారన్నారుదాతఅంజనారెడ్డి మాట్లాడుతూ ఎంఈఓ సలహాను మిగిలిన సభ్యులతో సమావేశంలో మాట్లాడి సాధ్యమైనత వరకు ప్రయత్నిస్తామన్నారు ఈ పాఠశాల వరకు తన సొంత ఆర్థిక సాయంతో చేయగలుగుతున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ రెడ్డి ఉపాధ్యాయులు రామచంద్ర లైన్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు హరీష్ చంద్ర కార్యదర్శి షేక్ ఇందాద్ అహ్మద్ కోశాధికారి మనోహర్రాజు సభ్యుడు షంషేర్వలి గ్రామటిడిపి నాయకులు పట్టాభి రెడ్డి శ్రీనివాసులు శివారెడ్డి సుబ్బయ్య శంకర్ పాఠశాల సిబ్బంది పేరెంట్స్ కమిటీ సభ్యులుపాల్గొన్నారు.

# చెత్త సేకరణ ట్రై సైకిల్‌ను అందజేసిన జిల్లా కలెక్టర్

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** చెత్త సేకరణ సామర్థ్యాన్ని పెంచేందుకు కేవలం లక్ష రూపాయల ఖర్చుతో తయారు చేయించిన ట్రై సైకిల్ ను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, గురువారం సాయంత్రం రాయచోటి మండలం పెమ్మాడపల్లి గ్రామపంచాయతీ సెక్రటరీ సహజీయా సుల్తానా కు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పంచాయతీ సెక్రెటరీ ఉద్దేశించి మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో చేయించిన త్రిచక్ర వాహనాన్ని వినియోగించుకుని గ్రామ పంచాయతీ పరిధిలోని 100 శాతం ఇళ్ల ద్వారా చెత్తను సేకరించాలని ఆదేశించారు. వాహన సామర్థ్యాన్ని, మైలేజ్ ను, వాహన పనితీరును వారం రోజుల పాటు పరిశీలించి నివేదికను సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ రాధమ్మ, రాయచోటి ఎంపీడీవోసురేష్‌బాబు, పాల్గొన్నారు.

